ఉదయం

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

విజయవాడ
సోమవారం
21—10—1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

పుటలు : 4
వెల : 25 పైసలు

వివిధ మతాలవారు శాంతి, సామరస్యాలతో జీవించడానికి వీలైన వాతావరణం : రాష్ట్రపతి విజ్ఞప్తి

"పేరంటానికి వెళ్ళామని పక్కావిడ నెక్లసు పట్టుగొచ్చా. కొంపదీసి మైసా చట్టం వర్తించదు కదా !"

న్యూఢిల్లీ, అక్టోబరు 20: వివిధ మతాలకు చెందిన వారు శాంతి, సామరస్యాలతో జీవించడానికి వీలుగా ప్రేమ, అవగాహనతో కూడిన వాతావరణాన్ని సృష్టించవలసిందిగా రాష్ట్రపతి శ్రీ ఫఖ్రుద్దీన్ అలీ అహ్మద్ నేడు దేశప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అహింసా సిద్ధాంతాన్ని ప్రవచించిన మహావీరుని బోధనలను, సిద్ధాంతాలను ఆకళింపు చేసుకోవడం ద్వారా సై జ్ఞాన్ని సాధించవచ్చునని ఆయన అన్నారు.

మహావీరుని నిర్వాణ 25 వ శతవార్షికోత్సవ సభలో రాష్ట్రపతి ప్రసంగిస్తూ మహావీరుడు ప్రవచించిన అహింసా సిద్ధాంతం మనకు సంక్రమించిన మహత్తరమయిన వారసత్వమని ఇందుకు మనం గర్వించవలసి వున్నదని అన్నారు.

సమానత్వం, శాంతి, సామరస్యాల ప్రాతిపదికగా కొత్త సాంఘిక వ్యవస్థను నిర్మించుకోడానికి మనం కృషి చేస్తున్న సమయంలో మహావీరుని బోధనలు 288 సంవత్సరాల క్రితం ఎంత అవసరమయినవో ఈ నాడు కూడా అంత అవసరమయినవని ఆయన చెప్పారు.

మహావీరుని సందేశం ముందు తరాల వారికి ధ్రువతార వంటిదని ఆయన అన్నారు. స్వాతంత్ర్యం, సౌభాగ్యంతో కూడిన ప్రపంచం కోసం కన్న కలలు మొదటి సారిగా నెరవేరే అవకాశాలు కన్పించాయని ఈ కోర్కెను సాధించడానికి మానవుడు తనను తాను మార్చుకోవాలని, ఇది సాధ్యమయితే మానవుడు ఆధ్యాత్మిక, మానసిక, భౌతిక శక్తులను సంపాదించుకొని సమప్రపంచ వ్యవస్థను నిర్మించుకోగలడని ఆయన పేర్కొన్నారు.



రాష్ట్ర ఆర్థిక, సమాచార శాఖమంత్రి శ్రీ పి. రంగారెడ్డి ఈ 17 వ తేదీన హైదరాబాదులో రాష్ట్రసమాచార కేంద్రం నూతన భవనానికి (సుఖరంజాహిల్రోడ్డు) ప్రారంభోత్సవం జరిపారు. సమాచారశాఖ డైరెక్టర్ శ్రీమతి రాజ్యం సిన్హాను కూడా చిత్రంలో చూడవచ్చు.

ఇరాన్‌కు అణు చోదిత జలాంతర్గాములు: ఫ్రాన్స్ నిర్మించే సూచన

చెర్‌బర్గ్ (ఫ్రాన్స్), అక్టోబరు 20: ఇరానియన్ నౌకాదళం కోసం అణుశక్తితో నడిచే జలాంతర్గాములను నిర్మించగలమని ఫ్రాన్స్ భావిస్తున్నట్లు ఫ్రెంచి రక్షణశాఖ మంత్రి శ్రీ జాస్విన్ సాఫ్లెట్ నిన్న యిక్కడ తెలియజేశారు.

స్పెయిన్‌కు కూడా అణుశక్తి చోదితమయిన హెలికాప్టర్ వాహక నౌకను తాము నిర్మించగలమనుకొంటున్నామని ఆయన చెప్పారు.

స్పానిష్, ఇరానియన్ తదితర నౌకాదళాల కోసం అణుశక్తి చోదితమయిన యుద్ధ నౌకలను నిర్మించడంలో ఇమిడి వున్న రాజకీయ సమస్యలను తాను అర్థం చేసుకొన్నానని, అయితే తాము ఈ వ్యవహారాల గురించి చర్చలు జరుపుతున్నామని, సమస్యలను అధిగమించగలమని ఆశిస్తున్నానని ఆయన వివరించారు.

ఫ్రెంచి నౌకాదళం కోసం కూడా అణుశక్తి చోదితమయిన హెలికాప్టర్ వాహక నౌకను రానున్న రెండు సంవత్సరాల కాలంలో నిర్మించనున్నట్లు ఆయన చెప్పారు. కొత్తగా నిర్మించిన సంప్రదాయ సిద్ధమయిన యుద్ధ జలాంతర్గాము జల్రవేశోత్సవంలో శ్రీ సాఫ్లెట్ నిన్న యిక్కడ పాల్గొన్నారు.

రాకెట్లను ప్రయోగించే 12 యుద్ధ నావలను, తదితర సైనిక సామగ్రిని సరఫరా చేయవలసిందిగా ఇరాన్ ఇదివరకే ఫ్రాన్స్‌ను కోరివున్నది.

ఫ్రాన్స్ ఇదివరకే పాకిస్తాన్, దక్షిణాఫ్రికా పోర్చుగల్‌ల కోసం పెక్కు జలాంతర్గాములను నిర్మించివున్నది. పశ్చిమ జర్మనీ, గ్రీస్ ఇండోనీసియా, తదితర దేశాల కోసం 50 యుద్ధ నావలను,—రాకెట్‌లను ప్రయోగించే దానికిఉపయోగించే —కూడా ఫ్రాన్స్‌తయారు చేసియిచ్చింది.

ఫ్రాన్స్ తన సొంత నౌకాదళం కోసం త్వరలో 20 అణుచోదిత జలాంతర్గాములను నిర్మించనున్నదని శ్రీ సాఫ్లెట్ చెప్పారు. ఇందులో ఒక విభాగం మధ్యధరాసముద్రం లోను, రెండవది అట్లాంటిక్ సముద్రం లోను మకాం చేస్తాయని ఆయన తెలిపారు.

రాక్‌ఫెల్లర్ చెల్లించవలసిన పన్నుల బకాయి 9 లక్షల డాలర్లు

వాషింగ్టన్, అక్టోబరు 20: అమెరికా ఉపాధ్యక్షుడుగా నియమితులయిన నెల్సన్ రాక్‌ఫెల్లర్ 900000 డాలర్లు మేరకు పన్ను బకాయి వున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే శ్రీ రాక్‌ఫెల్లర్ పట్ల అధ్యక్షుడు ఫోర్డ్‌కు యిప్పటికి పూర్తి విశ్వాసం వున్నట్లు వైట్‌హౌస్ నిన్న ప్రకటించింది.

శ్రీ రాక్‌ఫెల్లర్ నిన్న న్యూయార్క్‌లో మాట్లాడుతూ గత పదిహేడున్నర సంవత్సరాల కాలంలో తాను పన్నుమినహాయింపు పొందిన సంస్థలకు 240 లక్షల డాలర్లు మేరకు విరాళాలు యిచ్చినట్లు వెల్లడించారు. తాను చెల్లించవలసిన పన్నుల బకాయి 904000 డాలర్లు వున్నదని కూడా ఆయన చెప్పారు.

రష్యాకు 40 కోట్ల డాలర్ల అమెరికన్ ఆహారధాన్యాల సరఫరా

వాషింగ్టన్, అక్టోబరు 20 సోవియట్ యూనియన్‌కు 2200000 టన్నుల ధాన్యాలను సరఫరా చేయడానికి ఒక ఒప్పందాన్ని కుదుర్చుకొన్నట్లు అమెరికా నిన్న ప్రకటించింది.

3200000 టన్నుల ధాన్యాన్ని సరఫరా చేయడానికి ఇంతకు ముందు కుదుర్చుకున్న ఒప్పందాన్ని అధ్యక్షుడు ఫోర్డ్ ఈ నెలారంభంలో చివరి నిముషంలో అడ్డుకున్నారు. దాని స్థానే ఈ కొత్త ఒడంబడిక కుదిరింది

కొత్త ఒప్పందం క్రింద 40 కోట్ల డాలర్ల విలువయిన 1200000 టన్నుల గోధుమలను, పది లక్షల టన్నుల మొక్కజొన్నను రష్యాకు సరఫరా చేస్తారు

కడప జిల్లాలో రాతినార నిక్షేపాలు

కలకత్తా, అక్టోబరు 20: ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లాలో రాజంపేటలో, కోవూరు ప్రాంతాలలో 5.33 మీటర్ల పట్టాన రాతినార (ఆస్బెస్టాస్) నిక్షేపాలు వున్నట్లు భారత భూతత్వపరిశోధనా సంస్థ గత మే నెలలో కనుగొన్నది.

ఒరిస్సాలోని కోరాపుట్ జిల్లా పాత్రంగి పమీనంలో 4.5 కిలో మీటర్ల ప్రాంతంలో 500 లక్షల టన్నుల బాక్సయిట్ నిక్షేపాలు వున్నట్లు కూడా భారత భూతత్వ పరిశోధనా సంస్థ కనుగొన్నది.

పాత్రంగి ప్రాంతంలో ఈ నిక్షేపాలకోసం అన్వేషణ 1972 జనవరిలో ప్రారంభమయింది. 1973 నవంబర్ వరకు వివిధ ప్రదేశాలలో పరిశీలనాత్మకంగా త్రవ్వకాలు జరిపారు. అక్కడ లభించిన బాక్సయిట్ ఖనిజం మచ్చులో అల్యూమినా 43 నుంచి 52 శాతం, క్షారము 13 నుంచి 30శాతం వరకు వున్నాయి.

జమ్ము కాశ్మీర్‌లోని లడక్ జిల్లాలో గల జంస్కార్ లోయలో సుర్మా లవణం నిక్షేపాలు కన్పించాయి.

జాంబియా దేశము స్వాతంత్ర్యోత్సవాలకు ఉపరాష్ట్రపతి హాజరు

న్యూఢిల్లీ, అక్టోబరు 20 : జాంబియా ప్రభుత్వ ఆహ్వానంపై జాంబియా స్వాతంత్ర్యదినోత్సవాలలో భారతదేశం ప్రతినిధిగా పాల్గొనేందుకు ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జత్తి లుసాకాకు బయలుదేరివెళ్లారు. ఈ ఉత్సవాలు వారంరోజులపాటు జరుగుతాయి.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, ఆమె మంత్రివర్గ సహచరులు, రాజ్యసభ ప్రధాన కార్యదర్శి, విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ కేవల్‌సింగ్, తదితర సీనియర్ అధికారులు లుసాకా వీడ్కోలు చెప్పారు.

కల్తీ సరకు అమ్మే టోకు వర్తకుల బహిష్కరణ: చిల్లర వర్తకులకు శ్రీ థామస్ సలహా

విజయవాడ, అక్టోబరు 20: ఆహారం కల్తీ నిరోధం చట్టం లక్ష్యం, నేరం చేసిన వారిని శిక్షించడమేనని చట్టం అమలు, విభా విభాగం అదనపు డైరెక్టర్ శ్రీ ఎం. వి. థామస్ నేడిక్కడ చిల్లర వర్తకులకు స్పష్టం చేశారు.

పట్టణ చిల్లర వర్తకుల సంఘం వారు తనకు సమర్పించిన వినతిపత్రానికి శ్రీ థామస్ సమాధానమిస్తూ అమాయకులను శిక్షించరాదన్న అభ్యర్థనతో తాము పూర్తిగా ఏకీభవిస్తున్నామన్నారు. కల్తీ తప్పు వస్తు జరగలేదని అనడానికి తగు సాక్ష్యాధారాలను మాపించడం ద్వారా వర్తకులు అధికారులతో సహకరించినప్పుడే ఇది సాధ్యమని ఆయన చెప్పారు.

చిల్లర వర్తకులు చాలా కాలంగా ఆ వ్యాపారాన్ని చేస్తున్నందువల్ల తాము కొనుగోలు చేసే సరకుల్లో ఏది కల్తిదో ఏది మంచిదో తెలికగా తెలుసుకోగలరని, అందుచేత తమకు కల్తీ సరకులను విక్రయించడానికి ప్రయత్నించే టోకు వర్తకులను, ఉత్పత్తిదారులను వారు బహిష్కరించాలని ఆయన తెలిపారు.

టోకు వర్తకులను చూసి గాని, అధికారులను చూసిగాని భయపడకండి. కల్తీగురించి మీరు ఎప్పుడు ఫిర్యాదు చేసినా మీ పేర్లు రహస్యంగా వుంచుతాము. నేరం చేసినవారిని పట్టుకొని శిక్షించడానికి సత్వర చర్య తీసుకుంటాము" అని ఆయన హామీ యిచ్చారు.

శిక్ష తప్పించుకోడానికి అధికారులకు అక్రమంగా ఏమీ యివ్వనవర్జని, యిలా యివ్వడంవల్ల అధికారులు యింకా ఎక్కువ కోరే అవకాశం వుంటుందని ఆయన హెచ్చరించారు. ఆవిధి నిర్మూలించడంలో వర్తకులు పూర్తి సహకారాన్ని అందజేయాలని ఆయన చెప్పారు.

—:o:—

విద్యాశాఖ డైరెక్టరేట్‌లో ప్రధానమైన మార్పులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 20: పరిపాలనా యంత్రాంగాన్ని పటిష్టం చేసేందుకు ప్రథమ చర్యగా విద్యాశాఖ డైరెక్టరేట్ స్థాయిలో చాలా మార్పులు జరిగాయి.

ఇంటర్మీడియెట్ విభాగాన్ని విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ జి. జగన్నాథం నుంచి తప్పించి శ్రీ కె. ఎం. శర్మకు బదలీ చేశారు. శ్రీ శర్మ తెలుగు అకాడమీ నుంచి వచ్చారు.

రాష్ట్రంలోని జూనియర్ కళాశాలల సిబ్బందికి సంబంధించిన పెక్కు సమస్యలు అపరిష్కృతంగా ఉండటం, విపరీతమైన జాప్యాలు జరుగుతుండటం దృష్ట్యా ఈ మార్పులు జరిగినట్లు చెప్పబడుతోంది.

ఆర్థిక విషయాల అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ రామకృష్ణారెడ్డిని కళాశాలల విభాగానికి మార్చారు. ప్లానింగ్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ రంగారెడ్డికి ఎస్టాబ్లిష్‌మెంటు విభాగాన్ని అప్పగించారు. పబ్లిక్‌సర్వీసు కమిషన్ నూతన సభ్యుడు శ్రీ టి. వి. నారాయణ స్థానే నియమించబడిన డిప్యూటీ డైరెక్టర్ కుమారి బి. టి. అళ్లీషను శిక్షణ కార్యక్రమాలతో పాటు జాతీయశరీరదార్ఢ్య దళం వ్యవహారాలను కూడా చూడవలసిందని ఆదేశించారు.

డి. పి. ఐ. కార్యాలయంలో విద్య, వృత్తి సంబంధమైన అర్హతలు ప్రాతిపదికగా అధికారులను నియమించాలని కోరుతున్న ఉపాధ్యాయవర్గం ఈ మార్పుల పట్ల హర్షం వ్యక్తం చేశారు.

—:o:—

హైదరాబాదు, అక్టోబరు 20: దక్షిణ ప్రాంతీయ మండలిలో ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులుగా ఆర్థిక మంత్రి శ్రీ పి. రంగారెడ్డి విద్యుత్ శాఖమంత్రి శ్రీ జి. రాజారాంలను ప్రభుత్వం నియమించింది.

రాష్ట్ర ప్రణాళిక అభివృద్ధి మండలి గౌరవ ఉపాధ్యక్షులుగా ఆర్థికమంత్రి శ్రీ పి. రంగారెడ్డిని ప్రభుత్వం నియమించింది.

రేడియో సంగీత సమ్మేళనం

న్యూఢిల్లీ, అక్టోబరు 20 : 20వ ఆకాశవాణి సంగీత సమ్మేళనం నిన్న సాయంత్రం ప్రారంభమైంది. సెక్ చినమవులా సాహెల్ బృందం నాదస్వర కచేరీ జరిగింది.

నాలుగు రోజులు జరిగే యీ ఉత్సవాలలో 50 మంది ప్రముఖ కళాకారులు పాల్గొంటున్నారు. నేటి నుంచి నుంచి 12 కేంద్రాలలో కూడా యీ ఉత్సవాలు జరుగుతాయి.

నిన్న జరిగిన ప్రారంభోత్సవానికి ఉప రాష్ట్రపతి శ్రీ బి. డి. జెత్తి హాజరయారు.

ఇంధన రంగంలో బొగ్గుకు అత్యధిక ప్రాధాన్యత : మాలవీయ సూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 20 : దేశంలో బొగ్గును ప్రధానమైన ఇంధనంగా పరిగణించే సమయం ఆసన్నమైనదని కేంద్ర పెట్రోలియం రసాయనాల మంత్రి శ్రీ కె. డి. మాలవీయ నిన్నరాత్రి అన్నారు.

1947 నుండి 1973 వరకు భారత దేశంలో సహజ సంపదల అభివృద్ధి అనే అంశంపై శ్రీ వి. ఎస్. కృష్ణస్వామి ఉన్యాస కార్యక్రమానికి శ్రీ మాలవీయ అధ్యక్షత వహించారు.

దేశంలో కేంద్రీకృత హైడ్రోవిద్యుత్ కేంద్రాలకు బదులు వికేంద్రీకృత విద్యుత్ గ్రిడ్ వద్దనిని ప్రవేశపెట్టాలని కూడా శ్రీ మాలవీయ అన్నారు.

శ్రీ కృష్ణస్వామి తమ ప్రసంగంలో భారత్‌లో ఇందన శక్తి అభివృద్ధికై జరిగిన కృషి సంతృప్తికరంగానే ఉన్నదని చెప్పాలని పేర్కొన్నారు.

జయప్రకాశ్ 100 సం.లు ఉద్యమం నడిపినా బీహార్ శాసనసభ రద్దు కాదు : గఫూర్ ప్రకటన

పాట్నా, అక్టోబరు 20 : బీహార్ లో జయప్రకాశ్‌నారాయన్ మరో వంద సంవత్సరాలు ఆందోళన జరిపినప్పటికీ శాసనసభ రద్దు కాదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ నిన్న యిచ్చిన అభిప్రాయపడ్డారు.

బీహార్‌లో రెండు రోజులపాటు జరిగిన రాష్ట్రస్థాయి ఫాసిస్టు వ్యతిరేక సమావేశానికి ముఖ్యమంత్రి నిన్న ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ జయప్రకాశ్ అహింసావాది అనీ మహాత్మా గాంధి సిద్ధాంతాలతో విశ్వాసంలేనివ్యక్తి, భారత దేశంలో ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయటానికి నడుంకట్టిన వ్యక్తి అనీ విమర్శించారు.

"విద్యార్థుల ఉద్యమానికి నాయకత్వం వహించటానికి శ్రీ జయప్రకాశ్ మరో 100 సంవత్సరాలు జీవించాలని నేను భగవంతుని ప్రార్థిస్తున్నాను. అయితే బీహార్‌లో పాటుకు శాసనసభ రద్దు కాబోదని ఆయన తెలుసుకొనటం మంచిది" అని శ్రీ గఫూర్ అన్నారు.

శ్రీ జయప్రకాశ్ తాము అహింసాయుతంగా ఆందోళన జరుపుతున్నామని చెబుతున్నప్పటికీ ఆయన నడిపిన 3 రోజుల బంద్ సమయంలో రాష్ట్రంలో మొత్తం 285 చోట్ల దహన్యాలు జరిగాయి అని ముఖ్యమంత్రి అన్నారు. బీహార్‌లో ఆందోళనను జనసంఘం, ఆర్. ఎస్. ఎస్. ఆనందమార్గ్ తదితర ఫాసిస్టు శక్తులు ప్రారంభించాయని శ్రీ గఫూర్ అన్నారు.

ఉపసభాపతి అభిప్రాయం

పాట్నా, అక్టోబరు 20: బీహార్ శాసనసభ ఉపసభాపతి శ్రీ షకూర్ అహ్మద్ యీనెల 18 వ తారీఖున ఒక ప్రకటన చేస్తూ దేశంలో అంతర్యుద్ధాన్ని రెచ్చగొట్టడానికి శ్రీ జయప్రకాశ్ ప్రయత్నిస్తున్నారని తాము అభిప్రాయపడుతున్నట్లు పేర్కొన్నారు.

సిగ్గులేని రాష్ట్రప్రభుత్వం, జయప్రకాశ్ విమర్శ

ఘోరాబాద్, అక్టోబరు 20 : ఘోరాబాద్‌లో జరిగిన ఒక బహిరంగసభలో సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్‌నారాయన్ ప్రసంగిస్తూ, బీహార్ ప్రభుత్వం హృదయంలేని, సిగ్గులేని ప్రభుత్వం అనీ, అది కుటకుటాలు చెప్పి పనిచేస్తున్నదనీ, ప్రధాని స్వయంగా ఏదోరకంగా కొనసాగుతోందనీ విమర్శించారు.

ఘోరాబాదులో ప్రధాని శ్రీమతి గాంధి ఆమె పార్టీ అనుచరులే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేస్తున్నారని కూడా సర్వోదయ నాయకుడు అంటూ తాము ప్రారంభించిన ఉద్యమం ప్రజాస్వామ్య సముద్ధరణకేనని అన్నారు.

సైన్యం రప్పింపు : ప్రధాని యోచన ?

పాట్నా,అక్టోబరు20:బీహార్‌లోజరుగుతున్న ఆందోళనను "తిరుగుబాటు"గా ప్రకటించి ఆందోళనను అణచివేయటానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సైన్యాన్ని పిలిపించే అవకాశం శ్రీకలదని జనసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ నానాజీ దేశ్‌ముఖ్ నిన్న విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

ఇటీవల జరిగిన మంత్రివర్గంలోమార్పులలో శ్రీ జగ్‌జీవన్‌రాం రక్షణశాఖ నుండి తప్పించటం గమనార్హమైన విషయమని శ్రీ దేశ్‌ముఖ్ అన్నారు.

పోలీసుపటేల్‌ను చంపిన పదిమందికి యావజ్జీవ శిక్ష

బెల్గాం, అక్టోబరు 20 : భక్కదుపు ఎనిమిది కిలోమీటర్ల దూరంలోని మండూరి గ్రామంలో అక్టోబర్ 5వ తేదీన ఒక పోలీసు పటేల్‌ను హత్యచేసిన వేరానికిగాను స్థానిక రెండవ అదనపు సెషన్స్ న్యాయమూర్తి నిన్న పదిమందికి యావజ్జీవ శిక్షను విధించారు.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం పోలీసు పటేల్‌కు కవులుదారులకు మధ్య భూవివాదం విషయంలో కొంత తగాదా ఏర్పడింది. పోలీసుపటేల్ తన సోదరుడు, కుమారుడు, ఇద్దరునౌకర్లతో పచ్చగడ్డికోసం పొలంవెళ్ళి ఎప్పుడు 12 మంది వ్యక్తులు ఆ పొలంలో వచ్చిగడ్డి కోయడం కన్పించింది. పోలీసు పటేల్ వారిని ఎందుకు కోస్తున్నారని అడగడంతో వారు కొడవళ్ళతో దాడి జరిపి పోలీసును చంపివేశారు. పోలీసును కాపాడబోయిన మిగతా నల్గురికి కూడా గాయాలు తగిలాయి. నిందితులలో ఇద్దరిని నేరం రుజువుకాలేదు.

—:o:—

కర్నూలులోమునిస్వామికి ఘన స్వాగతం

కర్నూలు, అక్టోబరు 20 : మంత్రిగా పదవీ స్వీకారం చేసిన అనంతరం శ్రీ దామోదరం మునిస్వామి నిన్న తొలిసారిగా కర్నూలు వచ్చినప్పుడు ఆయనకు ఘనస్వాగతం లభించింది. కర్నూలు పట్టణం నెలుపు మంత్రి తామ సభ్యులు శ్రీ రహమాన్‌ఖాన్ (సభ్యులు స్వాగతం చెప్పారు. శ్రీ మునిస్వామి ప్రభుత్వ అతిథి గృహం వద్దకు చేరినప్పుడు ఆయనకు ఎస్. పి.పోలు, ఉపాధ్యాయులు, జిల్లా కలెక్టరు శ్రీ కోసలరామ్, పోలీసు సూపరింటెండెంటు శ్రీ శ్రీనివాసరావు, రాష్ట్ర మండలి సభ్యులు, కార్మిక నాయకులు తదితరులు ఘనంగా స్వాగతం చెప్పారు.(స్వ.సం.)

మున్సిపల్ ఎన్నికలు: కాంగ్రెస్ వైఖరి

హైదరాబాద్, అక్టోబరు 20: ఈ సంవత్సరాంతంలో 79 మునిసిపాలిటీలకు జరిగే ఎన్నికలలో తన అభ్యర్థులను నిలబెట్టాలన్న ఆలోచన ప్రదేశ్ కాంగ్రెసు లేదని పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ వి. వెంకటనారాయణ నేడిక్కడ ప్రకటించారు.

హైదరాబాద్ నగర పాలక సంస్థకు కాంగ్రెస్ పోటీ చేసే సంగతి గురించి కూడా త్వరలోనే నిర్ణయించడం జరుగుతుందని ఆయన అన్నారు.

5 కిలోగ్రాముల బంగారు నగల పట్టివేత : సెంట్రల్ ఎక్సైజ్ అధికారుల చర్య

హైదరాబాద్, అక్టోబరు 20: తాకట్టుపై అప్పులిచ్చే ఒకని నివాసం నుంచి గురువారంనాడు సెంట్రలు ఎక్సైజు ప్రధాన రాష్ట్రాలయ విభాగం అధికారులు ప్రకటించబడకుండా లక్కమంగా వుంచబడిన 5 కిలోగ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకొన్నారు.

ఈ దాడి, సెంట్రల్ ఎక్సయిజు సూపరింటెండెంటు శ్రీ డి. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో జరిగింది.

అక్టోబరు 10 వ తేదీన, సెంట్రలు ఎక్సైజు అధికారులు రు. 1.6 లక్షలు ఖరీదు చేసే "ప్రెసిస్ బాల్ బేరింగ్స్‌ఇండి"— ఎక్సిస్ బాల్‌బేరింగ్స్ కంపెనీ లిమిటెడ్ నుంచి ఎక్సైజు సుంకం చెల్లించలేదని, తదితర ఉల్లంఘనలు తప్పక్కి స్వాధీనం చేసుకొన్నారు. 1974 జనవరి 1 లగాయితు నేటిదాకా సెంట్రల్ ఎక్సైజు అధికారులు, బంగారం బంగారు ఆభరణాలను సుమారు రు. 30 లక్షల ఖరీదు చేసే వాటిని స్వాధీనం చేసుకోటం జరిగింది. 1973 జనవరి 1 నుంచి 1973 అక్టోబరు 15దాకా రు. 6.8లక్షల బంగారం, బంగారు నగలను వారు స్వాధీనం చేసుకొని ఉన్నారు.

ఈ సంవత్సరం జనవరి 1 నుంచి అక్టోబరు 15 వరకు, సెంట్రలు ఎక్సైజుజ అధికార్లు, వివిధ చట్టాల క్రింద, మొత్తం రు. 80 లక్షల విలువైన వస్తువులకు సంబంధించి కేసులను నమోదు చేశారు. గతసంవత్సరం సుమారు రు 12 లక్షల విలువైన పై విధమైన వస్తువులను సంబంధించిన కేసులను నమోదు చేశారు.

ఈ నాటి వరకు ఈ సంవత్సరం, కస్టమ్స్ సుంకం క్రింద రు 7.82 లక్షల విలువైన విదేశీ వస్తువులను స్వాధీనం చేసికొన్నారు. 1973 జనవరి 1 నుంచి డిసెంబరు 31 దాకా, రు 7.65 లక్షల ఖరీదైన వస్తువులు పై చట్టం క్రింద స్వాధీనం చేసుకోబడినవి.

ఈ సంవత్సరం, రు 85 వేల ఖరీదువాచీలు స్వాధీనం చేసుకొనబడినవి. గత ఏడాది రు10 వేల విలువైన వాచీలు స్వాధీనం చేసుకొనినారు.

ఈ సంవత్సరం జనవరి 1నుంచి అక్టోబరు 15 వరకు నమోదు అయినట్లుగా పైన పేర్కొనబడిన 303 కేసులలోను, బంగారం వస్త్రాలు, వాచీలు, పొగాకు, భారతీయ హ్యాండ్‌లూం దాచబడిన విదేశీ వస్తువులు వున్నట్లుగా విచారించబడినవి.

—:o:—

బాన్కా, అక్టోబరు 20 : భారత, పాకిస్తాన్‌ల మధ్య తంతి తపాలా సంబంధాలు పునరుద్ధరింపబడినందుకు రష్యా హర్షం వెల్లడించింది.

కొత్తగా నియమించిన ప్రభుత్వ ప్లీడర్‌లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 20 : రాష్ట్ర ప్రభుత్వం గవర్నమెంటు ప్లీడర్‌లుగా ఈ క్రిందివారిని నియమించింది.

శ్రీ రంటు వెంకటప్పయ్యశాస్త్రి, శ్రీ ఎమ్. ఎస్. రాజలింగం, శ్రీ డి. వెంకటరెడ్డి శ్రీ వెలిగిచర్ల రాజగోపాలరెడ్డి, శ్రీ ఏ. సీతారామిరెడ్డి, శ్రీ జి. బాలయ్య, శ్రీ వి. రాజారావు, శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు, శ్రీ కటికినేని జగన్నాథరావు, శ్రీ రామస్వామి, శ్రీ సర్దార్ఆలీఖాన్, శ్రీమతి అమరేశ్వరి.

—:o:—

కేంద్ర ఉద్యోగులతో సమానంగా కరువుభత్యం : తెలంగాణా టీచర్ల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 20 : కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే కరువుభత్యం రేట్లకు సమానంగా తమకు కూడా కరువు భత్యం యివ్వాలని నేడు తెలంగాణా టీచర్స్ యూనియన్ ప్రతినిధివర్గంవారు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావును కలుసుకుని విజ్ఞప్తి చేశారు. ఈ విషయం పరిశీలించగలమని ముఖ్యమంత్రి వాగ్దానం చేశారు.

ఛత్రీయవేతన సంఘం సిఫారసుల అనంతరం కేంద్రప్రభుత్వం తన ఉద్యోగులకు, అయిదు సార్లు కరువుభత్యం మంజూరు చేసివున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జీవన వ్యయం విపరీతంగా పెరిగిపోయి కనీసవసరాలు తీర్చలుకూడా వీరికి కష్టసాధ్యం అవుతున్నది అని యీ విజ్ఞప్తి పత్రంలో పేర్కొన్నారు.

ఇరాన్ చమురు ఎగుమతి ధర పెంపు

టోక్యో, అక్టోబరు 20: ఇరాన్ తన చమురు ఎగుమతి ధరను పెంచివేసింది. ఇరాన్ ఎగుమతి చేసే చమురు బారెలు ధర ప్రస్తుతం 10.46 డాలర్లు వుండగా దీనిని 11.25 డాలర్లకు పెంచివేసింది. ఇరాన్ ఎగుమతి చేసే చమురు ధర పెంచివేయడం ఇదే మొదటిసారి.

కిసింజర్ భారత పర్యటనతో నూతన అధ్యాయం: ఢిల్లీ వర్గాల భావం

న్యూఢిల్లీ, అక్టోబరు 20 : అమెరికా విదేశాంగమంత్రి డాక్టర్ హెన్రీ కిసింజర్ త్వరలో జరుపనున్న భారత పర్యటన, విదేశాలను తొలగించి, భారత్, అమెరికా ఉభయ దేశాల మధ్య సంబంధాలలో నూతన అధ్యాయం ప్రారంభించగలదని అభిజ్ఞవర్గాలవారు పేర్కొంటున్నారు. అయితే కొట్టవచ్చే ఫలితాలు విజయాలు ఏవీ ఈ పర్యటనలో కలుగబోవని కూడా ఈ వర్గాలు పేర్కొంటున్నారు.

డాక్టర్ కిసింజర్ అక్టోబరు 27న మాస్కోనుంచి ఇక్కడకు చేరుకుంటారు. అక్టోబరు 30 ఉదయాన ఢాకా వెడతారు.

డాక్టర్ కిసింజర్ భారత్ పర్యటన జరపటం ఇది రెండవసారి. తొలిగా 1971లో ప్రెసిడెంట్ నిక్సన్ జాతీయ భద్రతా వ్యవహారాల సలహాదారుగా ఆయన భారత్ పర్యటించి ఉన్నారు. అప్పటి పర్యటనలో శ్రీమతి ఇందిరాగాంధితో శ్రీ కిసింజర్ సంభాషణలు జరపటం, బంగ్లాదేశ్ సంబంధంగా పాకిస్తాన్‌తో సంఘర్షణకు తలపడితే అమెరికా భారత్‌కు సహాయం చేయజాలదు అని హెచ్చరికలు చేయటం, ఇవన్నీ కూడా భారత్—సోవియట్ శాంతి, మైత్రి సహకార ఒప్పందాన్ని శీఘ్రతరంగా సిద్ధింపజేసినట్లు పలువురు పరిశీలకులు భావించటం జరిగింది.

ఇప్పుడు ఉపఖండంలో మారిన పరిస్థితులలో, యీ ప్రాంతంలో కొత్త విధానం అనుసరించబడగలదని ఆన్వేషించాల్సిన అమెరికా ప్రయత్నిస్తున్నదని బంగ్లాదేశ్ అవిర్భావ తదితర సత్యాలను గుర్తించిన అమెరికా, తాను 1971లో చూపిన మొగ్గు ఇప్పుడు మారిపోయినట్లు ఎలారంగంగా ప్రకటించింది. భారత్‌తో సమగ్రమైన సంబంధాలు నెలకొల్పుకోవాలని కోరుతున్నట్లు ప్రకటించింది.

డాక్టర్ కిసింజర్ ప్రధానంగా జరుపనున్నట్లు కన్పించే ప్రయత్నం భారతీయ నాయకులలో ప్రధానంగా ప్రధాని శ్రీమతి గాంధితో సంభాషణలు జరిపి ఆసార్థాలను తొలగించే ధ్యేయంతో సాగిపరచవలసి గోచరిస్తున్నది.

ఈ ప్రయోజనం ఆశించి డాక్టర్ కిసింజర్ ఢిల్లీలో చాలా నెలల క్రిందటే సంకల్పించబడింది.

—:o:—

గోదావరి జలాల వివాదం : బచావత్ సంఘానికి రాష్ట్ర ప్రభుత్వ తంతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 20: కృష్ణా నదీజలాల విషయం తేలే వరకు గోదావరీజలాల రిగాదాలవిషయంలోన్యాయవర్తి బచావత్‌నిర్ణయస

సినిమాహాలులో ప్రమాదం: 40 మందికి గాయాలు

పాట్నా, అక్టోబరు 20 : ఇక్కడ ఒక సినిమా హాలులో నిన్నమధ్యాహ్నం మేటనీ ప్రదర్శన జరుగుతుండగా ఫాల్స్‌సీలింగ్ కూలిన సందర్భంగా సుమారు 40 మంది గాయపడ్డారు.

ఫాల్స్ సీలింగ్ కూలడంవల్ల పదిమంది గాయపడ్డారని, మిగతావారు ఆ తరువాత తొక్కిసలాటలో గాయపడ్డారని తెలిసింది.

మహబూబ్‌నగర్‌లో "ఫైబర్‌గ్లాస్" కర్మాగారం

హైదరాబాద్, అక్టోబరు 20 : మహబూబ్‌నగర్‌లో ఏటా 2 వేల టన్నులఉత్పత్తి స్థాయితో "ఫైబర్‌గ్లాస్" ఉత్పత్తి చేసేందుకు మాతనంగా ఒక కర్మాగారాన్ని నెలకొల్పటానికి ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్‌కు (లిమిటెడ్ సంస్థ) భారత ప్రభుత్వం "లెటర్ ఆఫ్ ఇంటెంట్", జారీ చేసింది అన్ని స్థాయిలకీ (క్యాటగిరీస్) సంబంధించి ఈ విభాగం సుమారు 200 మందికి ఉపాధి కల్పించగలదు.

చెంబై మృతికి కాకినాడ సరస్వతీ గానసభ సంతాపం

కాకినాడ అక్టోబరు 20: కర్నాటకసంగీతం పితామహుడు దేశంలో కర్నాటక సంగీతానికి మూలిగాలోగా భాసిల్లుతున్న శ్రీ చెంబై వైద్యనాథభాగవతార్ ఆకస్మిక మృతి సంగీత ప్రియులనే గాక యావత్ భారత ప్రజలను కదలించి వేసింది) వారి ఆకస్మిక మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ కాకినాడ సరస్వతీ గానసభవారు తీర్మానించారు. (స్వ.వి)

భారతీయ దుస్తుల ఎగుమతి క్షీణిస్తున్న స్థితి: ఎగుమతిదార్ల సంఘం అధ్యక్షుని వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 20 : అంతర్జాతీయ మార్కెట్‌లో భారతీయ దుస్తుల ధరలు కంటే ఇతరదేశాల దుస్తులు ధరలు తక్కువగా ఉండటంలో, భారత్‌నుంచి దుస్తుల ఎగుమతి, ఈ సంవత్సరం జూన్ లగాయతు తగ్గిపోవటం ప్రారంభం అయింది.

పరిశ్రమకు సంబంధించినవారితో, సంప్రదించి ప్రభుత్వం, యీ పరిస్థితిని సరిదిద్దటకు తక్షణ చర్యలు గైకొనని పక్షంలో 10 సంవత్సరాల వ్యాపార సంపాదించికొన్న విదేశీ మార్కెట్‌లో తన స్థానాన్ని దేశం కోల్పోయే ప్రమాదం ఉందని దుస్తుల ఎగుమతిదార్ల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సి. ఎల్. నచ్‌దేవా, నేడిక్కడ హెచ్చరికగా పేర్కొన్నారు.

భారతీయ దుస్తులకు సంబంధించి ఎగుమతి అవకాశం ఏడాదికి రు 200 కోట్లమేరకి ఉంటుందని అంచనావేయబడిందనీ, అయితే 1973—74లో వాస్తవానికి జరిగి నదుస్తుల ఎగుమతి రు 50 కోట్ల మేరకే వున్నది. అయితే ఎగుమతి అవకాశాలకీ నిజానికి జరిగిన ఎగుమతి ఆ తరం బాగా వున్నప్పటికీ 1973—74 సంవత్సరం ఎగుమతి అంకెలు 10 సంవత్సరాల క్రితం జరిగిన ఎగుమతులకంటె, 10 రెట్లు ఎక్కువ.

భారతీయ దుస్తులు ధరలకంటె ఇతర దేశాల నుంచి వచ్చే దుస్తులకు తక్కువ ధర ఉండటానికి కారణాలను వివరిస్తూ భారతీయ ప్రత్తిధరలు, అంతర్జాతీయ ధరలకంటె 50 శాతం హెచ్చుగా పెరిగాయనీ, ఇది గత ఏడాది పరిస్థితికి ఉన్న తలక్రిందులనీ శ్రీనచ్‌దేవ్ వివరించారు.

భారతీయ దుస్తులకంటే, తైవాన్, హాంకాంగ్, జపాన్, పాకిస్థాన్ దేశాల నుంచి లభ్యంఅయే దుస్తుల ధరలు తక్కువగా వున్నవని ఆయన అన్నారు. ఈ దేశాల్లో ధరలను చెప్పదగిన మేరకి తగ్గించాయి.

రాష్ట్ర సెకండరీ పాఠశాలల ద్వితీయ చిత్రకళ, హస్తకళా వస్తువుల ప్రదర్శన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 20 : ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సెకండరీ పాఠశాలల ద్వితీయ చిత్రకళ, హస్తకళ వస్తువుల ప్రదర్శన ఏర్పాటు గురించి విద్యామంత్రి శ్రీ ఎం.సి. కృష్ణారావుగారితో ఆంధ్రప్రదేశ్ చిత్రకళ, హస్తకళల ఉపాధ్యాయుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జి.సి. సుస్తానయ్య చర్చించారు. ప్రదర్శన ఏర్పాటుకు విద్యాశాఖ సహకరించగలదని వారు హామీ ఇచ్చారు. ఈ ప్రదర్శనలో ఉపాధ్యాయుల విభాగం కూడా ఉంటుంది.

పాఠశాలలో చిత్రకళలు, హస్తకళల అభివృద్ధికై ఆంధ్రప్రదేశ్ చిత్రకళ, హస్తకళల ఉపాధ్యాయుల సంఘంవారు ఈ ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వ కార్మిక శాఖ పునర్నిర్మాణం మంత్రి అంజయ్య వెల్లడి

కర్నూలు, అక్టోబరు 20: రాష్ట్రంలో ప్రతి ఒక పరిశ్రమకూ ఒక డిప్యూటీ కమిషనర్‌ను నియమిస్తూ, కార్మిక శాఖను పునర్నిర్మాణం చేయాలని సంకల్పించినటు రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

ఉపాధి కల్పనకు వీలున్న పరిశ్రమలకు వీలైన చోట్లల్లా నెలకొల్పడం మంచిదని ఆయన అన్నారు. స్పైనేటు, ప్రభుత్వ రంగాలలో పరిశ్రమలు ప్రారంభించడానికి ముడి పదార్థములు ఎక్కడెక్కడ ఎంతెంత దొరుకుతే అన్నీ అక్కడ నెలకొల్పుతామని అన్నారు. ఇలా పరిశ్రమలు నెలకొల్పి ప్రజలకు ఉపాధి చూపించవచ్చునని అన్నారు. రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో సిమెంటు పరిశ్రమలు నెలకొల్పవచ్చునని శ్రీ అంజయ్య సూచించారు. లారీ డ్రైవర్లు ఆర్. టి. సి. డ్రైవర్ల మాదిరిగానే 8 గంటలు మాత్రమే పని చేసేట్లుగా ఒక శాసనం చేయాలని తాను శ్రద్ధగా ఆలోచిస్తున్నట్లు మంత్రి చెప్పారు. కార్మిక సమస్యల పై ప్రభుత్వానికి తగు సలహాలు ఇచ్చేందుకు, అన్ని కార్మిక సంఘాల ప్రతినిధులు, శాసనసభ్యులతో ఒక సలహా సంఘాన్ని ఏర్పాటు చేయదలచినట్లు చెప్పారు.

గాస్ దీవినుంచి బ్రిటన్ నిష్క్రమించే సూచన

లండన్, అక్టోబరు 20 : రక్షణ వ్యయంలో కోతను విధించాలన్న లేబర్ ప్రభుత్వం విధానంలో భాగంగా గాస్ దీవి లోని విమాన స్థావరంనుంచి బ్రిటన్ ఉపసంహరించుకోనున్నదని డెయిలీ ఎక్స్‌ప్రెస్ పత్రిక నిన్న వెల్లడించింది.

ఈ పత్రిక వార్త పూర్తిగా పూహాగానమేనని రక్షణశాఖ ప్రతినిధి వర్ణించారు. అయితే పొదుపు సాధించడానికి ఉద్దేశించిన సెక్కు మార్గాలు పరిశీలనలో వున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.

గాస్ దీవి మాల్దీవులలో వున్నది. గత 14 సంవత్సరాలుగా దీనిని బ్రిటన్ తన సైనిక చౌకీగా వినియోగిస్తున్నది. 1960లో కుదిరిన ఒక ఒప్పందం ప్రకారం బ్రిటన్ ఈ దీవిని విమానదళంస్థావరంగా 30 ఏండ్లు ఉపయోగించుకోవచ్చు. ఇందుకు బదులుగా మాల్దీవులకు బ్రిటన్ ఆర్థిక సహాయాన్ని అందజేస్తోంది.

గాస్ దీవి నుంచి బ్రిటిష్ సేనల ఉపసంహరణ తేదీ గురించి నిన్న పరిహారం గురించి బ్రిటిష్ ప్రభుత్వంతో చర్చలు జరపడంకోసం మాల్దీవుల ప్రధానమంత్రి పద్నాలుగురు లండన్ వస్తున్నారని డెయిలీ ఎక్స్‌ప్రెస్ వ్రాసింది.

గాస్ దీవినుంచి బ్రిటన్ ఉపసంహరించుకొన్నట్లయితే హాంగ్‌కాంగ్‌కు, తదితర స్థావరాలకు బ్రిటిష్ సేనలను తరలించేటపుడు హిందూమహాసముద్ర ప్రాంతంలో పహరా చేయడానికి డియాగో గార్షియా దీవిని ఉపయోగించగలరని రక్షణ వ్యవహారాల నిపుణులు భావిస్తున్నారు.

హైదరాబాద్‌లో విద్యార్థుల ప్రదర్శన

హైదరాబాద్, అక్టోబరు 20 : ఇక్కడి ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణలో నేడు విద్యార్థినులు, విద్యార్థులు సుమారు 500 మంది పెద్ద ప్రదర్శన జరిపారు.

ఆడపిల్లల వెంటబడి వేధించడానికి నిరసనగా వీరు ఈ ప్రదర్శన జరిపారు.

ఆడపిల్లలను వేధించేవారిని శిక్షించాలని కోరుతూ వీరు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుని గది ముందు నినాదాలు చేశారు.

మహిళాభ్యుదయ సంఘం, విద్యార్థి అభ్యుదయ సంఘం ఆధ్వర్యాన ఈ నిరసన ప్రదర్శన జరిగింది. ఆడపిల్లలను వేధించడాన్ని గట్టిగా ప్రతిఘటించాలని వీరు విద్యార్థి లోకానికి విజ్ఞప్తి చేశారు.

మహిళాభ్యుదయ సంఘం రాష్ట్రదర్శి కుమారి రుక్మిణి సైదాబాదు విద్యార్థులు చేయి చేసుకున్న ఫలితంగా ఈ నిరసన ప్రదర్శన జరిగింది.

నూరురోజుల చిత్రానికి పండగరోజు

కొత్తదనం వున్న కథలకు ప్రజాదరణ లభిస్తుంది. అనేది నిజాన్ని నిరూపించిన చిత్రం "కృష్ణవేణి". రిక్షా వున్న కథ అని కొందరు విమర్శిస్తే, యూటోపియాలెటు వున్న కథ అని మరికొందరు మాటలన్నారు. ఎవరు ఎన్ని అన్నా, ధైర్యం చేసి నిర్మించినందుకు ఆంధ్ర ప్రేక్షకులు అఖండ స్వాగతాన్ని ఇచ్చారు. వాళ్ల ప్రేమాభిమానాలకు తార్కాణమే నూరు రోజుల పండగ చేసుకునే సుదినం.

ఆంధ్రుల అగ్రనటి వాణిశ్రీ "సభలతో సభవిష్యతి" అనిపించుకుంది. తన నటనా ప్రాభవంతో ప్రజలను ఆకట్టుకుంది. మహా నటులైన శివాజీ, నాగేశ్వరరావు, రామారావులను మెప్పించింది. హీరోగా కృష్ణంరాజు అందంగా అగుపించి, చక్కగా నటించి సెహభాష్ అనిపించుకున్నాడు. విక్టరీ మధు మూడనరావుకు విక్టరి సౌకర్యవాడుజేయుచ్చింది. నిర్మాత చుబాని గోపీ అభినందనీయుడు.

అక్టోబరు 18 న "కృష్ణవేణి"కి శత దినోత్సవ సంరంభం. భాగ్యనగరంలో ప్రత్యగాత్మ అధ్యక్షతన, పటరత్న రామారావు బహుమతి ప్రదానం చేసిన ఈ కోలాహాలమైన పండుగను మరవడం దుస్సాధ్యము.

రేడియో సంగీత సమ్మేళనం

న్యూఢిల్లీ, అక్టోబరు 20 : 1974వ సంవత్సరపు రేడియో సంగీత సమ్మేళనం నేడు ఇక్కడ ప్రారంభం అయింది. బంగ్లాదేశ్‌కు చెందిన ప్రముఖ విద్వాంసులు శ్రీ ఉస్తాద్ అబిద్‌హుస్సేన్, సబాదత్‌హుస్సేన్ ఖాన్‌ల నిరాద్ సరోద్‌యుగళం ఈసమ్మేళనపు ప్రత్యేక ఆకర్షణ. ఈ నెల 22వ జరిగే ఈ కార్యక్రమంలో మొహమ్మద్ హుస్సేన్ ఖాన్ తబలా వాయిస్తారు.

అక్టోబరు 20వ తేదీన 12 కేంద్రాలలో రేడియో సంగీత సమ్మేళనం నిర్వహిస్తారు. అక్టోబరు 21న తిరువేంద్రంలో జరుగుతుంది.

ఈ సందర్భంగా 14 హిందుస్తానీ సంగీత కచేరీలు, 11 కర్నాటక సంగీత కచేరీలు ఏర్పాటు చేశారు. దాదాపు 50 మంది ప్రముఖ విద్వాంసులు పాల్గొంటారు. సర్వశ్రీ సోక్ చినమవులాలా (నాదస్వరం) భీమ్‌సేన్‌జోషి (గాత్రం) టి. ఆర్. మహాలింగం (వేణువు) లాల్‌గుడి జయరామన్ (వయోలిన్), తంజావూరు శంకరశాస్త్రి (వీణ), ఉస్తాద్‌విసార్‌హుస్సేన్ ఖాన్(గాత్రం) శ్రీమతి డి. కె. పట్టమ్మాల్ శ్రీమతి ఎం. ఎల్. వసంతకుమారి, శ్రీమతి రాధా, శ్రీమతి జయలక్ష్మి వీరిలో కొందరు.

విశాఖ, హైదరాబాద్‌లలో పుస్తక బ్యాంకి: షెడ్యూల్డు కులాల విద్యార్థులకోసం

విశాఖపట్నం, అక్టోబరు 20 : షెడ్యూల్డ్ కులాలు, జాతులకు చెందిన బీద విద్యార్థులకు పుస్తకాలను పరిపూర చేయడం కోసం విశాఖపట్నంలోను, హైదరాబాద్‌లోను "పుస్తకాల బ్యాంకి"లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

రాష్ట్ర సాంఘిక సంక్షేమ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి నేటి ఉదయం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు.

ఈ పుస్తకాల బ్యాంకులు అన్ని కోర్సులకు సంబంధించిన పాఠ్య గ్రంథాలను కొని, పుస్తకాలు కొనే శక్తి లేని పేద విద్యార్థులకు ఎరువిస్తాయి. ప్రతి బ్యాంకికి ప్రభుత్వం ఇందు కోసం 45 వేల రూపాయలను మంజూరు చేసిందని శ్రీ శ్రీరామమూర్తి చెప్పారు.

విశాఖజిల్లాలో షెడ్యూల్డు కులాలు, జాతులకు చెందిన బాలుర కోసం ఏడు హాస్టళ్లను, బాలికల కోసం రెండు హాస్టళ్లను ప్రారంభించదలిచామని ఆయన అన్నారు. బాలుర హాస్టళ్లను విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి, శృంగవరపుకోట, నరసీపట్నం పాడవరం, నెల్లిమర్లలోను, బాలికల హాస్టళ్లను విజయనగరం, చోడవరంలలోను ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో సాంఘిక సేవా కార్యకలాపాలను సమన్వయం చేయడానికి నమంబరులో హైదరాబాద్‌లో వివిధ సేవా సంస్థల ప్రతినిధుల సభ జరుగుతుందని ఆయన చెప్పారు. విశాఖపట్నం జిల్లాలోని ప్రతి గిరిజన సమితికి ఒక ఆశ్రమ పాఠశాలను మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. (స్వ.వి.)

ఇనుము. ఉక్కు అక్రమ లావాదేవీల పత్రాలు పట్టివేత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 20: ఇనుము, ఉక్కు దొంగ రవాణా జెడదని అరికట్టే ప్రయత్నంలో సెంట్రల్ క్రైమ్ స్టేషన్ అధికారులు, 20 వ్యాపార సంస్థలపైనా, నివాస గృహాలపైనా దాడి చేసి ఇనుము,ఉక్కు లావాదేవీకి సంబంధించి పత్రాలనూ, లెఖలనూ కొన్నిటిని స్వాధీనపరచుకున్నారు. ఇందులో, గురువారంనాడు దాడి చేసిన 9 వ్యాపార సంస్థలూ, నివాస గృహాలు కూడా ఉన్నవి. ఆర్మీ ఇండస్ట్రీస్ ఆఫీసులపైనా, ఆ సంస్థకి సంబంధించిన రాణిగంజిలోని రెండు సంస్థలపైనా, మహేష్ ఇండస్ట్రీస్, దేవీ కుష్ రూఫింగ్ ఇండస్ట్రీస్, శివకుమార్ రూఫ్‌లాల్, ఇంగా అశోక్‌కుమార్‌గుప్తా నివాసంపైనా, గోపాల్ జనరల్&స్టీల్‌కి చెందిన పాండురంగారెడ్డి నివాసంపైనా దాడి జరిగి సోదాలు చేయబడినట్లు సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సి.సి.ఎస్.) వారు తెలిపారు.

సింగరేణి కాలరీస్‌కు గాను ఉద్దేశించబడిన ఉక్కు తరలించబడిందనే కేసు గురించి దర్యాప్తు చేయటంలో తెలియవచ్చిన ఒక సూచన ఆధారంగా ఈ దాడులు సాగించబడినట్లు సి.సి.ఎస్. వర్గాలవారు తెలిపారు.

ఈ పరిశ్రమలు కొన్నింటిలో, పరిశ్రమల శాఖ స్టాక్ పరిస్థితిని తనిఖీ చేయటం జరుగుతున్నది. లఘుపరిశ్రమలకు, పక్కలు వేయబడిన ఉక్కును, యీ సంస్థలు కొనుగోలు చేసి, బొంబాయినగరంలో జరిపే ఇతర రాష్ట్ర రాజధానులకు దొంగ రవాణా చేస్తున్నట్లు పేర్కొనబడింది.

ప్రభుత్వం వివిధ పరిశ్రమలకు కేటాయించిన ఉక్కులో 50 శాతం ఇతర రాష్ట్రాలకు దొంగ రవాణా చేయబడుతున్నదని కూడా పేర్కొనబడ్డది.

ఖాళీ పదవుల భర్తీపై నిషేధం: ఉద్యోగులనాయకుని విమర్శ

హైదరాబాద్, అక్టోబరు 20 : ఖాళీ పదవులు భర్తీ చేయడాన్ని కొత్తవారిని ఉద్యోగాలలో తీసుకోవడాన్ని త్వరలో ప్రభుత్వం బహుశ నిషేధించవచ్చునని కేంద్రం సూచనపై ఈ చర్య తీసుకొనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. వో.ల సంఘం అధ్యక్షుడు శ్రీ జి. వి. రామకృష్ణారావు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

పదవులను భర్తీ చేయరాదన్న ఏ నిర్ణయమైనా సరియైనదికాదని ప్రభుత్వంకు చెప్పామన్నారు. వందలాది పదవులు పోడువేరిట ఖాళీగా ఉంచడం జరుగుతుందని యిది అర్థరహితమైనదని అన్నారు.

ఆరునూత్రాల పథకం సంఘం వీర్చాటుతో వందలాది పదవులు ఖాళీగా ఉన్నాయి.

రాష్ట్రవ్యాపిత నాన్‌గెజిటెడ్ పదవులు, మొదటి, రెండవ స్థాయి గెజిటెడ్ పదవుల విషయం ఈ సంఘంకు వివేదించవలసివుంది. డిపార్టుమెంటల్ ప్రమోషన్ కమిటీల ఏర్పాటువల్ల ఎక్కువ పదవులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఇబ్బందులవల్ల ఉద్యోగులలో అసంతృప్తి ప్రబలుతున్నదన్నారు.

ప్రభుత్వం పరిస్థితిని గుర్తించి ఈ నిషేధం చర్యను తీసుకోదని భావిస్తున్నామని శ్రీ రావుల ప్రకటనలో పేర్కొన్నారు.

మాఊరినమస్య

శిరసవల్లి సమస్య

(10రూ.లు బహుమతిపొందినలేఖ)

మా వూరి పంచాయితీ ఆఫీసు కరంటు దీపాలు వెలుగవు. రేడియో పాడదు.

పి. అప్పారావు, రామనాయుడు కుమారుడు, శిరసవల్లిపాస్కు, అసికావల్లి, తాలూకా, విశాఖజిల్లా.

పార్కు స్థలం

మా వూరికి చిన్న పార్కు ఉంది. అయితే దాని తలుపులు ఎప్పుడూ తారం వేసి వుంటాయి.

వి. రమ, కేరాన్ లలితమ్మగారు, టీచర్, అడవినెక్కలం, నూజివీడు తాలూకా, కృ. జి.

వీ ధి దీ పా లు

మా వూరి వీధిదీపాలు శుక్లపక్షంలోంతా వెలుగుతూ ఉంటాయి. కృష్ణపక్షంలో వెలుగవు.

బి. నాగలింగశర్మ, తెలుగు పండితుడు వి. వి. ఎ. హెచ్. పాఠశాల, ప్రొద్దుటూరు.

తెనాలిలో శరన్నవరాత్రులు

తెనాలి, అక్టోబరు 20: తెనాలి పట్టణంలోని శ్రీ పానపి కన్యకాపరమేశ్వరి దేవస్థానం వారు శరన్నవరాత్రి మహోత్సవాలు జరుపుతున్నారు. ప్రతిరోజు అమ్మవార్లకు విశేష అలంకారములు, పూజాకార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

ఇరాలకొండ యామినీలా పద్మనాభస్వామి

3 వ సర్గ

అంగుళీయకదానం వ
ఋక్షస్య బిల దర్శనం
ప్రాయోపవేశం చైవ
సంపాతేశ్చాపి దర్శనమ్. 26

రామదూత ఆదేశాలుగా హనుమంతునకు దంగర విప్పడం, అంగదాదుల దక్షిణ దిశకు వెళ్లుతూ స్వయం ప్రభాగుహలో ప్రవేశించడం, సముద్రతీరాన వానరుల ప్రాయోపవేశం, ఆ స్థితిలో సంపాతి అనే గృద్ధ (జటాయువు సోదరుడు) వచ్చి వారికి ధైర్యం చెప్పడం పూర్వస్మృతిని చెప్పడం.

సర్వతోపాణం చైవ
సాగరస్యాపి లంఘనం
సముద్ర వచనాచ్చైవ
చైనాకస్య చ దర్శనమ్. 27

దాక్షాయణి తత్త్వనం చైవ
సాయాగ్రాహస్య దర్శనం
సింహికాయాశ్చ నిధనం
లంకామలయ దర్శనమ్. 28

సముద్రం మీంచి సీతమ్మను హనుమంతుడ్డే గుర్తు దివ్యరాత్రి బలపర్వత సౌమ్యగుహ, అతని నీడను పట్టుకున్న పీనుగను హనుమ చంపి సముద్రాన్ని దాటి శ్రీకూటమైపై దిగి లంకను చూచుట,

లాత్రయ దంతా ప్రవేశం చ
పశ్యన్తీ సీతాంతం
అపనీ మామి గమన
మవరోధస్య దర్శనమ్. 29

పేకటి పడిన తరువాత లంకలో ప్రవేశించడం, సీతా దర్శనంకోసం ఉపాయం ఆలోచించడం, రావణుని పాకశాలలో ప్రవేశించి తరువాత అంతఃపురంలో పరితీలించడం,

[సశేషం]

దేవస్థానం, ప్రభుత్వాల బాధ్యతలు

ఆర్యా, 12—10—74 ఆంధ్రపత్రికలో తిరుపతి నుంచి కపిల తీర్థమునకు రోడ్డు వేస్తారని, తిరుపతి—తిరుచానూరు రోడ్డుపై వోపరు బ్రిడ్జి నిర్మిస్తారని చదివితిని. ప్రయాణ సౌలభ్యం కోసము, రద్దీ తగ్గటము కొరకు వోవర్ బ్రిడ్జి నిర్మాణావశ్యకత చాలా కాలంక్రితము గుర్తించబడింది. తిరుచానూరు వోవర్ బ్రిడ్జికి రైల్వే భద్రతా నిధి నుండి భరింపటము యెంతయు ముదావహము.

రోడ్ల నిర్మాణము రాష్ట్ర ప్రభుత్వముగాని, మున్సిపాలిటీగాని నిర్వహించాల్సిన ప్రథమ బాధ్యత. దీనికి దేవస్థానము ఫండ్సు ఉపయోగించటము మంచిసాంప్రదాయము కాదని నా అభిప్రాయము.

ప్రభుత్వము చేయవలసిన పనులు,ఖర్చులు దేవస్థానము మీద వేయటం అంత సంచితమైనది. నిధులు లేనిచో అప్పురార్నిబట్టి అప్పు తీసికొంటే సర్వాలేదేమో ! కాని ప్రభుత్వ బాధ్యతలు ప్రభుత్వము, దేవస్థాన కర్తవ్యము దేవస్థానము నిర్వహించాలని ప్రభుత్వ అధికారులు, దేవస్థాన అధికారులు గుర్తించమని కోరుతున్నాను. దేవస్థానము ప్రభుత్వానికి సమాంతర వ్యవస్థ (ప్యారలల్ ఇన్‌స్టిట్యూషన్) కారాదు.

యస్. అనూరాధ, కేరాన్ యస్.యస్. యస్. సోమయాజులు, అద్యోటేటు, వర్సరావుపేట.

కత్తీవ్యాపారం

ఆర్యా, కన్సూమర్సు కన్సిల్ ఆఫ్ ఇండియా వారి సర్వేల ప్రకారం 1973 సం.లో జనవరి—నవంబరు వెలల మధ్య కాలంలో 4018 మంది కత్తి వస్త్రములు వాడినందువలన మరణించినట్లుగాను,మరి ఎక్కువ సంఖ్యలో అస్వస్థులుగా అవటం జరిగినదని తేలినది. ఈ కత్తిలు ఆహార పదార్థములు, పానీయములు, నుండులు, మానులు, వస్త్రములు, బస్‌క్రీమ్సు ద్వారాఎక్కువగా జరుగుచున్నది.

1955 సం.లో సవరించబడిన ఆహారము, మందుల చట్టమునలన ఆశించిన ప్రయోజనము చేకూరలేదు. బాలక శిక్షణ వృత్తిలోని 272వ సెక్షను ప్రకారము ఆహార పదార్థముల కత్తిదారు. మరియు 273వ సెక్షను క్రింద వ్యాపారి, 6 మాసముల శిక్షార్హత, 1000 రూపాయల జరిమానాను, కొట్టి పందర్భములలో తెండింపటిని అర్హులు. ఇవే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కొన్ని ప్రాంతీయ చట్టములను ఏర్పాటు చేసియున్నారు. వీటి నియమాలకు లోబడి కత్తిలు ఎక్కువ సంఖ్యలో జరుగుచున్నవి.

అక్రమ లాభార్జన మీద మోహము తగ్గిన రోజున, వ్యాపారులు నీతి, నిజాయితీలకు కట్టుబడి వున్నప్పుడుమాత్రమే ఈ కత్తిని, నివారించుట సాధ్యము. ఈ చట్టములను ఏర్పాటు చేసినచో 'కత్తిని' నివారించలేవని, మన ప్రభుత్వం గుర్తించాలి. నేడు విధిస్తున్న శిక్షలు కూడా కత్తిని అపలేవు. ఐ. పి. సి.లో 272, 273 సెక్షనులను సవరించి శిక్షలను కటినము చేయుట ఉపయుక్తము. దొంగ రవాణా దారులను నిర్బంధించిన విధంగా వీరిని (కత్తి వ్యాపారులను) నిర్బంధించుట సమంజసము.

పెట్టు అంజిరెడ్డి, రెండవ ఎల్.ఎల్.బి., లా కాలేజి, హైదరాబాద్.

మునగాల హరిజనుల ఇబ్బందులు

ఆర్యా, నల్లగొండ జిల్లా హుజూర్‌నగరు తాలూకా మునగాల గ్రామ హరిజనులు ప్రస్తుతము నివసించుచున్న ప్రదేశము చాల యిరుకుగానున్నది. స్వాతంత్ర్యానంతరము 27 సంవత్సరములు గడిచిన పూర్వము నుండి నివసించిన ప్రాంతములోనే ఉండుట తటస్థించినది.

ఈ గ్రామ హరిజనులు 1952వ సం.ము నుండి తమకు నివేశస్థలము యివ్వవలసిందని ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టుకుంటూనే ఉన్నారు. అధికారులు, మంత్రులు త్వరలో తగు చర్యలు తీసుకొని నివేశస్థలము మంజూరు చేస్తామని వాగ్దానాలు చేస్తూనే ఉన్నారు. ఇంత కాలము గడిచిన ప్రభుత్వము యింత వరకు మా గ్రామ హరిజనులకు నివేశస్థలము మంజూరు చేయనందున హరిజనుల స్థితి కడు దయనీయముగానున్నది.

ఉప్పల కాంతారెడ్డి, సర్పంచి, మునగాల గ్రామ పంచాయితీ, మునగాల, నల్లగొండజిల్లా.

ప్రాంతీయ భాషాభివృద్ధి

ఆర్యా, హయ్యరుగ్రేడు, సెకండరీ గ్రేడు ఎల్. టి. లకి క్రెయినింగు ఉండేటట్లుగానే భాషప్రవీణ, ఎంట్రెన్సుకీ, ప్రిలిమినరీకీ, ఫయినలుకీ క్రెయినింగు ఉండాలి.

ఈ విధంగా ప్రాంతీయ భాషలని అభివృద్ధి చెయ్యవచ్చు. సంస్కృతాన్నిసేర్చుకొనాలన్న అభిలాష పెరుగుతుంది.

భాషా ప్రవీణ పరీక్ష పద్ధతిని చూసి దానిని చదవటానికి ఎందరో భయపడుతున్నారు. పండితుల కొరత ఫలితంగా ఇంగ్లీషు మీడియంలో చదివినవారు తెలుగులో బోధించవలసి వస్తోంది.

కాలేజి స్థాయిలో సంస్కృత, ప్రాంతీయ భాషలకి ఉన్న గుర్తింపు పాటశాలలలోలేదు.

చేతవూడి సీతారామయ్య, సంస్కృత పండితులు, సంస్కృత పాటశాల, పూషడం, దివితాలూకా, కృ. జి.

చంటిపిల్లలు—అజీర్తి 2

గతవారంలో చంటిపిల్లలకు —'అజీర్తి' అనే వ్యామోహికాంగా ఉపయోగించబడే—రోగానికి దోహదం చేయగల కొన్ని ముఖ్య కారణాలను గురించి తెలుసుకొన్నాము.

ఈ వారం, ఈ అజీర్తి రోగ నిర్ధారణ, నివారణలను గురించి తెలుసుకొందాము.

రోగనిర్ధారణ :

అన్నిటికంటే ముందుగా, తల్లిదండ్రులను వారి పిల్లలకి ఆహారం ఇచ్చేవిధానం, పరిమాణం, వాడబడే ఆహారపదార్థములు మొదలగు నాటిని గురించి, వివరంగా విషయసేకరణ చేయటం చాలా అవసరం. మూడువంతులు ఈ విషయసేకరణలోనే వైద్యులకు వ్యాధికి కారణం తెలుస్తుంది.

రోగనిర్ధారణకు — కొన్ని పరీక్షలు చేయవలసి వస్తుంది.

ఈ పరీక్షలలో మలపరీక్ష చాలా ముఖ్యమైనది. పాకపదార్థములు తీసుకొన్న ఆహారంలో ఎంత పరిమాణము ఉన్నది, నిర్జీవపడిన మలంలో ఎంతపరిమాణము ఉన్నది నిర్ధారించటమే ఈ పరీక్ష చేయటంలో ముఖ్యోద్దేశము.

గతవారం వివరించిన 'సీలియాక్' డిసీజ ఉన్నవారికి, మలంలో ఉండవలసిన పరిమాణంగా చాలా ఎక్కువగా, క్రొవ్వు పదార్థములు ఉంటాయి.

మాల్టోదర్శిని (మైక్రోస్కోప్) ద్వారా క్రొవ్వు — బుడగలు చూడవచ్చును.

ఇదిగాకుండా, క్రొవ్వుపదార్థాలను కొలిచి లేక తూచబడిన పరిమాణంలో రోగికి ఇచ్చి 24 గంటల తర్వాత విసర్జింపబడే మలమును దీని పరిమాణం కొరకు పరీక్షించటం వల్ల, — ఎంతవరకూ ఈ పదార్థములు శరీరంలో తీసుకోబడినవో తెలుతుంది. మామూలుగా నూటికి 5 వంతులు మాత్రమే విసర్జింపబడుతుంది. ఈ రోగం ఉన్నవారికి — 35 నుంచి 50 వంతులు విసర్జింపబడటం అసాధారణం. కాని, ఈ పరీక్ష చెయ్యటానికి — మామూలుగా రోవువు ప్రతినిత్యం తీసుకొనే పరిమాణం కనుగొని, అదే పరిమాణంలో ఇవ్వటం చాలా ముఖ్యం. ఎందుకంటే, ఎంతటి ఆరోగ్యవంతులైనా, ఎక్కువగా దీనిని ఇచ్చినట్లయితే, జీర్ణం కాకపోవటం సహజమే కదా!

ఇదిగాకుండా, రేడియో ధార్మికశక్తి గల అయొడిన్ (I 131) రోగికు ఇచ్చి, 24 గం. 40 గం. వరకు తర్వాత నెత్తురు పరీక్ష, మూత్రపరీక్ష, మలపరీక్ష ద్వారా ఈ I 131 పరిమాణాన్ని కొలిచి, రోగి జీర్ణక్రియ తెలుసుకోవచ్చును.

విటమిన్ —ఎ— రోగి జీర్ణత పరిమాణంలో వాడటం వల్ల, మూడు, ఈ క్రొవ్వు పదార్థములు జీర్ణతనిని నిర్ణయించవచ్చును. ఎందుకంటే విటమిన్ 'ఎ' క్రొవ్వులో కలిసి గాని, శరీరంలో తీసుకోబడును.

ఇంకా కైపొయిడాల్ అనే పదార్థం ఇచ్చి, 6 నుంచి 8 గం. తర్వాత మూత్రపరీక్ష చెయ్యటం వల్ల కూడా రోగనిర్ధారణ చేయవచ్చును.

నెత్తురులోని "గ్లూటామిన్" అనే పదార్థం యొక్క పరిమాణం నిర్ణయించటం అన్నిటికన్నా, క్లుప్తమైన పరీక్ష. సీలియాక్ డిసీజ — అంటే ఆహారంలో కొన్ని పదార్థములు (గ్లూటెన్—గోధుమలు మొదలగు వాటిలోఉండేవి) పడకపోటంవల్ల — క్రొవ్వు పదార్థములు జీర్ణంకాకపోవటం — ఉన్నవారికి 'గ్లూటామిన్' పరిమాణం నెత్తురులో ఎక్కువగా ఉంటుంది.

రోగ నివార

వైద్యము

వ్యాధి—మందు ఆయుర్వేదము తెలుగు వైద్య గ్రంథము. అన్ని రోగములు, వాటికి వాడవలసిన మందుల పేర్లు, కంపెనీ పేర్లతో సహా ఇంగ్లీషు, తెలుగులో వ్రాయబడిన అపరిచితెన్సు గైడు. వెల రు. 12.50. వి.పి.ద్వారా చేసినవారికి రిజిస్టర్డు పోస్టులో పంపబడును.
డా. ఎస్. సంపూర్ణం,
కొత్తపేట, విజయవాడ—1.

RAJASTHAN STATE LOTTERIES
offer Bumper 1st Prize
Rs.6,00,000

48వ డ్రా 11—11—1974
18.10.74న జరిగిన డెయిలీ డ్రా ఫలితం.
6బహుమతులు ఒక్కొక్కటి రు. 500
A459733 B109724 C122524
D201086 E304738 F151859
ఇతర సిరీస్‌లోని యిదే నెంబర్లకు 30 కన్సోలేషన్ బహుమతులు
ఒక్కొక్కటి రు. 50 లు
డైరెక్టర్, స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూర్.

మిషనరి

"మోడీ యంత్రములు అదృష్టం తెస్తాయి" కాబట్టి మీరుకూడా ఒక దఫా ప్రయత్నించి వంతృప్తి చెందండి. నంచలాది సంఖ్యలో కేటలు, డ్రిల్లింగులు, షేపర్లు, షాక్‌సాలు, గ్రైండర్లు, పాలిషర్లు, నోటార్లు, చక్కు, షీరింగులు, అల్క్ గ్యాస్ వెల్డింగ్ సెట్లు, స్పాట్‌వెల్డర్లు, కంప్రెషర్లు, స్ప్రేపైపెస్, పామిల్లులు మా వద్ద సంసిద్ధంగా దొరకగలవు. మిక్కిలి తక్కువ ధరలు, అయిదు యేండ్ల వూచీ షారాన్టీ, హైడ్రోలిక్ విధానము కూడా వెంటనే ఏర్పాటు చేయగలము. 28/B/5, పోస్టుఆఫీసు వీధి, మద్రాసు—1.

కావలెను

శ్రీమంతు రాజా యార్లగడ్డ శివరామప్రసాద్ జూనియర్ కళాశాల, వల్లవల్లి (కృష్ణా)
తేది 4—11—74 న గాని, అంతకు ముందుగా గాని అందునట్లు అర్హతగల అభ్యర్థులనుండి (కనీసం 50శాతంమార్కులుపొందిన మొదటి లేక రెండవ తరగతిపోస్టుగ్రాడ్యుయేట్సు) ఇంగ్లీషులో జూనియర్ లెక్చరరుగా పనిచేయుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి.
దరఖాస్తులకు కృష్ణాజిల్లా డి. ఇ. ఓ. గార్కి పంపవలను. పూర్తి అర్హతగలదరఖాస్తుదారులు 4—11—74వ తేదీ ఉదయం గం 11లకు కళాశాల ఆవరణలోజరుగు ఇంటర్వ్యూకు ఒరిజినల్‌సర్టిఫికేట్స్‌తో తమ స్వంత ఖర్చు పై హాజరుకావలెను. కరస్పాండెంటు.

EDUCATIONAL

ప్రెంచిభాష: ఉచితంగా పోస్టల్ ట్యూషన్ ద్వారా నేర్పుకోవచ్చును. సర్టిఫికేటు యివ్వబడును. వివరములకుగాను స్వంత అడ్రసు మరియు పోస్టల్ స్టాంపులుగల కవరు పంపండి. Imperial Institutes (APD), Doriwalan, Delhi-5.

కనిపించుట లేదు

నలుపురంగు, ఎత్తు 5'లు, వయస్సు 20 సం లు 5 తరగతి వరకు చదువుకున్నాడు. పేరు కృష్ణమరాజు. ఇల్లు వదలివెళ్లి యిప్పటికి 10 మాసములు అగుచున్నది. ఆచూకీ తెలిసిన వారికి గాని తీసికొని వచ్చి అప్పగించినవారికి రూ 116—00లు బహుమతి యివ్వబడును. "నాయనా! కృష్ణా! నీవు ఎచ్చటనున్నను వెంటనే బయలుదేరి రావలయును. నీ ఆచూకీ తెలిసిన యెడల ఖర్చులకు పైకం పంపగలను. ఇట్లు, నీ సోదరుడు జి. గోపాల వర్మ, రజానగరం తి ఒ (వయా నాగలాపురం ఎస్. ఒ.), చిత్తూరు జిల్లా 517589.

IN THE CITY CIVIL COURT
at Calcutta
before the Ld. Registrar
Commercial Suit No. 436of1973
Messrs M. Abhechand&Co., at 72 Canning Street, (now renamed as Biplabi Rash Behari Bose Road) ... Plaintiff
- vs -
Messrs Sri Balaji Poly Jute Industries, at Industrial Estate, Cuddapah, Anchra Pradesh & Another
To
Messrs Sri Balaji Polv Jute Industries at Industrial Estate, Cuddapah, Andhra Pradesh.
Take notice that the aforesaid plaintiff has instituted the above suit against you for recovery of Rs. 34,131.90 being the price of goods sold and delivered.
Where at the above suit is fixed on 21—12—74 for your appearence.
You are hereby directed to appear before this Court on the date fixed at 10-30 o'clock, either in person or by Lawyer duly instructed in default, the above suit shall be liable to be heard and determined in your absence.
Given under my hand and the Seal of this Court this 10th day of September 1974
(Sd. D. Banerjea
Registrar,
City Civil Court, Calcutta.
Dt. 10.9.74.

ధాన్యం సేకరణ ధర : ప్రజాపార్టీ కార్యవర్గం విజ్ఞప్తి

విశాఖపట్నం, అక్టోబరు 20 : ఆంధ్ర ప్రదేశ్ ప్రజా పార్టీ రాష్ట్ర కార్యవర్గం సమావేశం శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షతన ఈ నెల 17న ఇక్కడ జరిగింది.

ధాన్యం సేకరణ ధరను నిర్ణయించే టప్పుడు వ్యవసాయోత్పత్తి ఖర్చును, రైతు జీవన భృతిని, వివియోగదారుల అవసరాలను స్థూలంగాను దృష్టిలో పెట్టుకోవడం అవసరమని కార్యవర్గం పేర్కొన్నది. స్వర్గీయ టంగుటూరి ప్రకాశంపంతులుగారు రూపొందించిన ఉత్పత్తిదారుల, వివియోగదారుల సహకార సంఘాల సభలన్నిటి అనుసరించడం ద్వారా పై లక్ష్యాన్ని సాధించగలమని కార్యవర్గం అభిప్రాయపడింది. ఈ లోగా మధ్య దళారీల సంఖ్యను తగ్గించాలని, అక్రమ నిల్వలకు, బ్లాక్‌మార్కెటింగ్‌కు కారణభూత మయిన రెండు రకాల ధరల విధానాన్ని తొలగించాలని కార్యవర్గం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఆహారధాన్యాల పంపిణీకి గుర్తింపు కార్డులను కుటుంబం ఆదాయం ప్రాతిపదికగా కాకుండా కుటుంబ సభ్యుల సంఖ్య ప్రాతిపదికగా యివ్వాలని ఈ సౌకర్యాన్ని అన్ని గ్రామాలకు విస్తరింపజేయాలని కార్యవర్గం కోరింది.

విశాఖపట్నం ఉక్కు కర్మాగారం నిర్మాణాన్ని ఎలాంటి విఘ్నమూ లేకుండా సాగించాలని కార్యవర్గం విజ్ఞప్తి చేసింది. పని ఇప్పుడు జరుగుతున్న తీరు, ప్రోత్సాహకరంగా లేక పోవడమే కాకుండా, ప్రభుత్వ ఉద్దేశ్యాలను శంకింపజేసేదిగా ఉన్నదని కార్యవర్గం అభి ప్రాయపడింది.

ముస్తాబాద్ కాల్వను సగర్గారిఅమని చెరువు వరకు పొడిగించాలని కార్యవర్గం కోరింది. హరిజన గృహ నిర్మాణ సమస్యపై ఒక తీర్మానాన్ని ఆమోదించారు. (స్వ.వి.)

శ్రీ బి. ఎస్. రెడ్డికి సన్మానం

కాకినాడ, అక్టోబరు 20 : ప్రఖ్యాత ఉపరాష్ట్రపతి నిర్మాత, దక్షుడు, శ్రీ బి. ఎస్. రెడ్డి భారతప్రభుత్వంచే పద్మవిభూషణ బిరుదమును, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం చేత డాక్టర్ ఆఫ్‌లిటరేచర్ బిరుదమును పొందిన సందర్భాన్ని పురస్కరించుకుని కాకినాడ కల్పన థియేటర్ అధినేతలు శ్రీ ఇంటి నారాయణరావు, సత్యనారాయణ సోదరులు కల్పన థియేటరులో సన్మానం జరిపారు.

శ్రీ రెడ్డికి శ్రీ యింటి నారాయణరావు నూతనవస్త్రాలను, చందనపలతాంబూలాదులను సమర్పించారు. శ్రీ యింటి సత్యనారాయణ సన్మానపత్రం సమర్పించారు.

సభకు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఎస్. బి. పి. బి. కె. సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు.

శ్రీ బి. వి. ఎస్. పాత్రుడు, శ్రీమాన్ శ్రీ భాష్యం అప్పలాచార్యులు, శ్రీ రంగనాథరావు మాట్లాడారు.

శ్రీ బి. ఎస్. రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. (స్వ.వి)

అల్మోరా, అక్టోబరు 20 : అల్మోరాకు 40 కిలో మీటర్ల దూరంలోగల జాగేశ్వర్ దేవాలయంలోని పురాతన, పరిశోధనశాలకు చెందిన వస్తువులనుండి పోయిన గురువారం నాడు ఎవరో ఒక స్మగ్లర్ బరువుగల 8 లోహాలతో తయారైన ఒక పెద్ద పురాతన విగ్రహాన్ని దొంగిలించారు.

ఎన్నికల ఖర్చుపై ఆర్డినెన్స్

న్యూఢిల్లీ, అక్టోబరు 20 : ఎన్నికలలో పాలు చేసే అభ్యర్థి గాక, అభ్యర్థికి సంబంధించిన రాజకీయ పార్టీ గాని, లేదా ఆ అభ్యర్థి తరపున ఎవరో ఒక వ్యక్తిగాని చేసే ఖర్చును ఆ అభ్యర్థి ఎన్నికల ఖర్చుగా పరిగణించరాదని పేర్కొంటూ రాష్ట్రపతి నిన్న ఒక ఆర్డినెన్స్ జారీ చేశారు.

కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే విలేకరులతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఈ నెల 3వ తేదీన ఒక ఎన్నికల పిటిషన్‌పై ఇచ్చిన తీర్పులు సంబంధించిన చట్టంలోని అంశాలకు ఈ ఆర్డినెన్స్ పునరుద్ధరించినదని వివరించారు.

శ్రీ కన్వర్‌లాల్‌గుప్తా దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పు వెలువరా లోక్‌సభకు శ్రీ ఎ. ఎస్. దాదాల (కాంగ్రెస్) ఎన్నిక చెల్లనిదని పేర్కొన్నారు.

నిర్ణీత పరిమితికి మించి అభ్యర్థి ఎన్నికల కోసం ఖర్చు చేయడమే గాక, ఆ ఖర్చును పార్టీ అంగీకరించడం కూడా అవినీతి చర్య క్రిందికే వస్తుందని సుప్రీంకోర్టు తెలిపింది.

సుప్రీంకోర్టు నిర్ణయం, మరో కొత్త శాసనాన్ని ప్రతిపాదించినదని మంత్రి అన్నారు.

న్యాయస్థానాల నిర్ణయం వల్ల ఏర్పడిన కొత్త పరిస్థితిని ఆధారం చేసుకుని అర్డినెన్సును లేదా శాసనాన్ని తీసుకురావడం ఇదే ప్రథమం కాదని, చాలా సందర్భాలలో ఇలా జరిగిందని, అదాయం పన్ను చట్టం విషయంలో కూడా ఇలాగే జరిగిందని ఆయన తెలిపారు.

లోక్‌సభ, శాసనసభలకు సంబంధించి 180 ఎన్నికల పిటిషన్లు విచారణలో ఉన్నందున ఈ అర్డినెన్సు తీసుకు వచ్చినట్లు శ్రీ గోఖలే చెప్పారు.

శ్రీ నరసారెడ్డికి గ్రామాధికార సంఘాల ప్రతినిధుల విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబరు 20: ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణా గ్రామాల అధికారుల సంఘాల ప్రతినిధులు నిన్న రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ పి. నరసారెడ్డిని కలిసి తమ యిబ్బందులని, కొర్కెలని వివరిస్తూ ఒక విజ్ఞప్తి పత్రాన్ని అందజేశారు.

తమిళనాడులో గ్రామాధికారులతో సరి సమానంగా జీతాలను పెంచాలని, కరువు భత్యం ఇవ్వాలని, ఆంధ్ర ఆందోళన సందర్భంలో నిలిపివేయబడిన జీతాలు చెల్లించాలని, 1960—69 మధ్య నియమించబడ్డ 18 వేల మంది గ్రామాల అధికారుల సర్వీసు నుంచి క్రమబద్ధం (రెగ్యులరైజ్) చేయవలసి వున్నదని కొర్కెలని వారు పేర్కొన్నారు.

తమిళనాడు, విదర్భ గ్రామాధికార్ల సంఘాల నాయకులు, అఖిలభారత గ్రామాధికార సంఘం అధ్యక్షుడు శ్రీ ఉజ్జాన్, కూడా హాజరైనారు.

—:o:—

లెవీ ధాన్యం బకాయిలు : ముఖ్యమంత్రికి నిరంజనరావు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 20 : కొంతమంది రైతులు కేంద్రీయ కొనుగోళ్ల ప్రభుత్వానికి యివ్వవలసిన ధాన్యాన్ని పూర్తిగానాని పాక్షికంగానాని అనేక కారణాలవల్ల యివ్వలేక పోయారని, అందువల్ల జిల్లా అధికారులు నిత్యావసర సరుకుల చట్టంక్రింద వారిపై క్రిమినల్ కేసులు పెట్టవద్దని ఈ చర్యకు గురియైన వారిలో కొందరు స్త్రీలుకూడా ఉన్నారని మాజీ శాసనసభ్యుడు శ్రీ బి. నిరంజనరావు ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావుకు సమర్పించిన ఒక వినతి పత్రంలో తెల్పారు.

ప్రాసిక్యూషన్ చర్యలు క్రిందికొనబడిన దరిమిలా కేంద్రీయ ధాన్యాన్ని అందజేయవలసిన అవసరతను ఈ రైతులు గ్రహించి జరిమానాలతో యివ్వడానికి అంగీకరిస్తున్నారని, అందువల్ల వారిపై కేసులను ఉపసంహరించవలసిందిగా జిల్లా అధికారులను ఆదేశించవలసిందని ముఖ్యమంత్రిని ఆయన అర్థించారని తెలిపారు.

ఇండో నిప్పన్ సంస్థ పనివారికి యిళ్లు : ముఖ్యమంత్రి హామీ

హైదరాబాదు, అక్టోబరు 20 : ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న పాయింట్రక్టం ఇండో—నిప్పన్ సంస్థ వార్షికోత్సవంలో మాట్లాడుతూ ఈ సంస్థ పని చేస్తున్న తీరు తమకు పంతొమ్మిది కలుగజేసిందని, ఇదేవిధంగా మిగతా సంస్థల్లోకూడా కార్మికులు, యజమానులు కలసి పని చేసినట్లయితే ఉత్పత్తి బాగా పెరగగలదని అన్నారు.

ప్రభుత్వం స్థాపించిన పరిశ్రమల్లో ఇది మంచి పరిశ్రమ అని నాలుగేళ్లక్రిందే పేరు తెచ్చుకున్నదని, దీనికి ఉజ్జ్వలమయిన భవిష్యత్తు ఉన్నదని ఆయన చెప్పారు.

కార్మికులకు యాజమాన్యంలో భాగస్వామ్యం కావాలని కోరారని, కార్మికుల న్యాయమయిన కొర్కెలను పాలకవర్గంవారు తప్పక తీర్చగలరని హార్దికధ్యానాల మధ్య అయిన ప్రకటించారు. కార్మికులు కష్టపడి పని చేస్తున్నారని, క్రమశిక్షణ కలిగి ఉన్నారని కార్మిక నాయకులు శ్రీ మాధవరెడ్డి యిచ్చిన హామీకి వారిని అభినందిస్తూ, ప్రతి కార్మికనాయకుడు యిదే విధంగా ప్రవర్తించాలని ముఖ్యమంత్రి కోరారు. ఇక్కడ పనిచేసే వారికి గృహ నిర్మాణ మండలిచేత ఇళ్లు, కట్టిస్తామని చెప్పారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన పరిశ్రమల మంత్రి శ్రీ జనిరెడ్డి తనసంస్థపుట్టుక నుంచి తమకు వివిధ హోదాల్లో కలిగిన సన్నిహిత సంబంధాన్ని వివరిస్తూ, ప్రశస్తమయిన కృషి చేసినందుకు, ఉత్పత్తిని పెంచి లాభాలను తెచ్చినందుకు పాలకవర్గాన్ని, సిబ్బందిని అభినందించారు. ఈ సంస్థకు సహకరిస్తున్న సాంకేతిక నిపుణులయిన జపాన్ ప్రజలను అభినందిస్తూ, కష్టపడి పని చేయడంలో వారిని అనుసరించే ఈ సంస్థలోని మన దేశీయులను కూడా అభినందించారు.

ఇది ఆదర్శప్రాయమయిన సంస్థగా ఉన్నదని ఆయన అన్నారు. క్రిందటేడు ప్రభుత్వ క్రమయం గల సంస్థలన్నీ లాభసాటిగా ఉండడం దేశంలో అపూర్వమయిన విషయమనీ, అది మనకు గర్వకారణమని ఆయన చెప్పారు. ఒక్క నిజాం చక్కెర కర్మాగారం మాత్రం చెరుకు సరఫరా తక్కువై నష్టపడిందని ఆయన తెలిపారు. తాము పనిచేసే సంస్థను పనివారంతా తల్లిగా భావించినట్లయితే ఆతల్లివారికోర్కెలనుతీర్చగలదనిఆయనచెప్పారు

బ్రిగేడియర్ శేషగిరి సంస్థ యొక్క సివిధకను సమర్పించి స్థిరమయిన పనివారికి బక్కొక్క హెచ్. ఎం. టి. గడియారం బహూకరిస్తున్నామన్నారు. బాల్‌బేరింగ్‌లు తయారు చేయడంలో ముడి పదార్థాల కొరతను గూర్చి ముచ్చటించి ఆ కొరత తీర్చవలసిందని, అది తీర్చినట్లయితే దీని వ్యాప్తి జరగగలదని అన్నారు.

కార్మిక సంఘం ఉపాధ్యక్షులు శ్రీమాధవరెడ్డి కార్మికులు కట్టుబాటులో పని చేస్తారని, వారికి పరిశ్రమలో భాగమివ్వాలని, వారి న్యాయమయిన కొర్కెలను తీర్చాలని కోరారు. శ్రీ ఆర్. హనుమంతరెడ్డి అభినందనలు తెలిపారు.

వెనుకబడిన ప్రాంతాలలో అభివృద్ధిపథకాలు: రాష్ట్ర ప్రణాళికా బోర్డు ఆమోదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 20 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ఏడాది కేంద్రబడ్జెట్‌లో 18 కోట్ల రూపాయల సహాయంతో ఆరు సూత్రాల పథకం పింద వెనుకబడిన ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలను డిసెంబర్ 1 నుంచి ప్రారంభిస్తుంది.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షతన నిన్న జరిగిన రాష్ట్ర ప్రణాళికా అభివృద్ధి బోర్డు సమావేశంలో, మూడు ప్రాంతీయ ప్లానింగ్, అభివృద్ధి బోర్డులు రూపొందించిన పథకాలను బోర్డు సవరణలు చేసిన మీదట ఆమోదించారు. అక్టోబరు21న జరగనున్న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో వీటికి ఖరారు ఆమోదం అభిస్తుంది.

ఈ సమావేశానంతరం రాష్ట్ర అర్థిక మంత్రి, రాష్ట్ర ప్రణాళికా, అభివృద్ధి బోర్డు ఉపాధ్యక్షుడు శ్రీ పి. రంగారెడ్డి పత్రికల వారితో మాట్లాడుతూ, ఈ పథకాల కింద త్వరితగతిని ఫలితాలనిచ్చే నీటిపారుదల, గ్రామీణ విద్యుదీకరణ, వ్యవసాయోత్పత్తి పశుపోషణ, పాడిపరిశ్రమ, మత్స్య పరిశ్రమ అభివృద్ధి వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.

అము పరిశ్రమలు నూతన వివిధ పరిశ్రమలకు, వెనుకబడిన తరగతులు, గిరిజనులు సంక్షేమానికి ఉద్దేశించిన పథకాలు సహా సాంఘిక సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని శ్రీ రంగారెడ్డి చెప్పారు.

18 కోట్ల రూపాయిలు సహాయంతో 25 శాతం ప్రాంతీయ స్థాయిలో ఉన్నత విద్య, ధార పరిశ్రమలపై ఖర్చు పెట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. మిగతా 13.5 కోట్ల రూపాయిల మొత్తం తెలంగాణా, రాయలసీమ కోస్తా ఆంధ్ర జిల్లాలకు 5:3:2 నిష్పత్తిలో కేటాయించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

హైదరాబాదు లభించే వ్యవసాయోత్పత్తి కార్మికుల సంఖ్య, సాగులో ఉండేభూమిశాతం, వర్షపాతం విద్యావంతుల సంఖ్యవంటి వాటి ప్రాతిపదికగామెనుకబడిన ప్రాంతాల గుర్తింపు జరుగుతుందని మంత్రి తెల్పారు.

రాష్ట్ర ప్రణాళిక అభివృద్ధి బోర్డు కేంద్రదర్శకుల సహాయాన్ని ఈ ప్రతిపాదనా కేంద్రప్రభుత్వానికి పంపించినట్లు మంత్రి తెల్పారు.

తెలంగాణా ప్రాంతం: హైదరాబాద్ జిల్లా 48.7 లక్షల రూపాయిలు, మెదక్ 67.63 లక్షలు, నిజామాబాద్ 16.65 లక్షలు, అదిలాబాద్ 77.66 లక్షలు, కరీంనగర్ 67.63 లక్షలు, నల్గొండ 60.98 లక్షలు, ఖమ్మం 73 లక్షలు, వరంగల్ 67.45 లక్షల రూపాయిలు.

రాయలసీమ జిల్లాలు: కర్నూలు 94.31 లక్షల రూపాయిలు, అనంతపురం 105.83 లక్షలు, చిత్తూరు 112.23 లక్షలు, కడప 77.43 లక్షల రూపాయిలు.

కోస్తా జిల్లాలు : శ్రీకాకుళం 61.73 లక్షల రూపాయిలు, విశాఖ 70.29 లక్షలు తూర్పుగోదావరి 23.79 లక్షలు, పశ్చిమ గోదావరి 3.2 లక్షలు, కృష్ణా 13.91 లక్షలు గుంటూరు 20.92 లక్షలు, ప్రకాశం జిల్లా 65.66 లక్షలు, నెల్లూరు 26.08 లక్షల రూపాయిలు.

—:o:—

శ్రీశైలంలో శరన్నవరాత్రి చండీయాగములు

శ్రీశైలం, అక్టోబరు 20 : ఈ నెల 16 నుండి 25 వరకు శ్రీశైల మహాక్షేత్ర శ్రీ భ్రమరాంబాదేవి సన్నిధిన దేవస్థానం వారిచే శరన్నవరాత్రులు చండీయాగము జరుపబడును. ఏటా పాల్గొనే బ్రహ్మశ్రీ అనుముల రామనాథ శాస్త్రిగారు వర్యవేక్షణ చేస్తారు.

(ప్రతినిత్యం హోమములు పారాయణములు సువాసినీ పూజలు, కుమారి పూజలు వగైరా నిర్వహించబడుతుంది అని కార్యనిర్వహణాధికారి తెలియచేయుచున్నారు.

శ్రీ కాంగ్రెసు అధ్యక్షుడుగా డి. కె. బారువా ఎన్నిక

న్యూఢిల్లీ, అక్టోబరు 20 : శ్రీ దేవకాంత్‌బారువా కాంగ్రెసు పార్టీ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.

శ్రీ బారువా వయస్సు 59 సంవత్సరాలు. రాజకీయ, ఆర్థిక రంగాల్లో కాంగ్రెస్ పార్టీ తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలో శ్రీ బారువా పార్టీ నాయకత్వ బాధ్యతను స్వీకరించారు.

నేతాజి సుభాష్‌చంద్రబోస్ తర్వాత తూర్పు భారత్ నుంచి, అస్సాం నుంచి కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన ప్రథమ వ్యక్తి శ్రీబారువా తన 16 ఏట స్వాతంత్ర్య పోరాటంలో దుమికిన శ్రీ బారువా 1938లో అస్సాంప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులయ్యారు. అదే సంవత్సరం ఎ. ఐ. సి. సి. సభ్యులయ్యారు.

శ్రీ బారువా అధ్యక్షునిగా ఎన్నికైన తర్వాత పత్రికా విలేకరులతో మాట్లాడుతూ 16వ ఏట తాను కాంగ్రెస్ కార్యకర్తనని, 60వ ఏట కాంగ్రెసు అధ్యక్షుడనయ్యానని చలోక్తిగా అన్నారు.

శ్రీ బారువా 1959లో మొదట పార్లమెంటుకు ఎన్నికయ్యారు.

—:o:—

ఏలూరు కాల్వలో 3 శవాలు

ఏలూరు, అక్టోబరు 20 : ఏలూరు కాల్వ తూర్పు లాకుల వద్ద త్రాళ్లతో కలిపి కట్టబడిన రెండు శవాలు నిన్న ఉదయం కనిపించాయి.

30సంవత్సరాలలోపువయస్సుగల స్త్రీ, పురుష మృతదేహాలకు మెడల మీద రక్తం స్రవించిన గాయాలు కనిపించాయి.

ఏలూరు కాల్వ తూర్పు లాకుల వద్ద వెలున్న ఒక పురుషుని శవం కనిపించింది.

ఈ మృతదేహాల వివరాలు ఇంకా తెలియ లేదు.

మొన్న రాత్రి ఇక్కడ కుసుమాపంలోని సత్రంపాడు వద్ద రెండు లారీలు ఢీకొన్న సంఘటనలో హనుమాన్‌జంక్షన్‌కు చెందిన ముళ్లపూడి కృష్ణ అనే ముటా కూలీ వెంటనే మరణించాడు.

పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ పి. కృష్ణరావు, తాలూకా ఎస్.ఐ. శ్రీ సీతారామస్వామి దర్యాప్తు జరుపుతున్నారు. (స్వ.వి.)

—:o:—

ఆంధ్ర విశ్వవిద్యాలయ కబాడి జట్టు

గన్నవరం, అక్టోబరు 20: ఈ దిగువ సభ్యులు గల ఆంధ్ర విశ్వవిద్యాలయ కబాడీ పురుషుల జట్టు 20 వ తేదీనుండి లాంబాయిలో జరుగనున్న అంతర్ విశ్వవిద్యాలయ పోటీలలో పాల్గొనునున్నది. పి. వెంకట్రావు (క్యాప్టెన్) బి. వెంకటేశ్వర్లు, జి. వెంకటేశ్వరరావు, ఎ. గిరిరాజు, షేహెచ్. రమేష్‌బాబు. కె. రవి. ఎస్. దేవదానం కె. ఏసుపాదం, ఎం. ప్రసాదరాజు, ఎ. విజయకుమార్, కె. ఆమర లింగేశ్వరరావు, బుద్ధవరం కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీ వి. వెంకటేశ్వరరావు మేనేజరుగా వ్యవహరిస్తారు.

వాల్తేరు ఆంధ్రవిశ్వవిద్యాలయ ఆస్థానపు ఫిజికల్ డైరెక్టరు శ్రీ వి. నాగరాజుకోచ్‌గా ఉన్నారు.

— — o:o — —

మున్‌సే-క్వాంగ్‌కు మరణశిక్ష

సియోల్, అక్టోబరు 20: దక్షిణ కొరియా అధ్యక్షుడు పార్క్‌చుంగ్‌హీపై గతఆగస్టులో కాల్పులు జరిపిన మున్‌సే—క్వాంగ్‌కు మరణశిక్ష పడింది.

ఈ కాల్పుల సంఘటనలో అధ్యక్షుని భార్య బుల్లెట్ గాయాలతో మరణించింది. పార్క్‌చుంగ్‌ను హత్య చేసేందుకు ఇతడు కాల్పులు జరిపాడు.

జిల్లా పరిషత్తుల ప్రాంతీయ మహాసభ

విజయవాడ, అక్టోబరు 20 : పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల జిల్లాపరిషత్తు సభ్యుల ప్రాంతీయ ప్రథమ మహాసభ నవంబరు 2వ తేదీన ఇక్కడ జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్య శాఖ మంత్రి శ్రీ లుకలాపు లక్ష్మణదాస్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఈ మహాసభలో వెంగళరావు కమిటీ నివేదిక, నరసింహం కమిటీ నివేదిక చర్చించబడ తాయన్నారు.

ఈ మహాసభకు తాను అధ్యక్షత వహిస్తానని, ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేస్తారని ఆయన తెలిపారు.

ఆ తర్వాత తిరుపతి, విశాఖపట్నం, వరంగల్, హైదరాబాద్‌లలో ఇలాంటి ప్రాంతీయ మహాసభలు ఏర్పాటుచేయబడతాయని శ్రీ లక్ష్మణదాస్ పేర్కొన్నారు.

—:o:—

ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జత్తి జాంబియా పర్యటన

న్యూఢిల్లీ, అక్టోబరు 20 : జాంబియా అధ్యక్షులు శ్రీ కెన్నెత్‌కవుండా ఆహ్వానాన్ని పురస్కరించుకుని ఉపరాష్ట్రపతి శ్రీ బి.డి. జట్టి ఈ నెల 20వ తేది నుంచి 26వ తేది వరకు జాంబియాలో పర్యటన జరుపుతారు. శ్రీ జత్తి జాంబియా స్వాతంత్ర్య దశమ వార్షికోత్సవాలలో పాల్గొంటారు.

విద్వాన్ బులుసు వెంకటేశ్వర్లుజన్మదినోత్సవం

కాకినాడ, అక్టోబరు 20 : ప్రముఖ పురాణ కర్త విద్వాన్ బులుసు వెంకటేశ్వర్లు 57వ జన్మదినోత్సవం శ్రీ పీఠాపురం శ్రీరామం అధ్యక్షతన ఈ నెల 17న ఇక్కడ జరిగింది. శ్రీ కామర్సు సత్యనారాయణవర్మ స్వాగతం పలికారు. శ్రీ గుమ్మలూరి సత్యనారాయణ సభను ప్రారంభించి శ్రీ వెంకటేశ్వర్లు కవితా ప్రాభవాన్ని శ్లాఘించారు.

శ్రీ వెంకటేశ్వర్లుగారి గ్రంథాలను శ్రీ టి. భాస్కరరావు సమీక్షించారు. శ్రీమతి కల్యాణి శ్రీదేవి, శ్రీమతి కనకాంతారి పురాణ్య లక్ష్మి సన్మానించారు. శ్రీ వెంకటేశ్వర్లు తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ తన తాజా గ్రంథం దేవీ భాగవతం నుంచి కొన్ని పద్యాలను చదివి వినిపించారు. (స్వ.వి.)

ప్రధానితో కర్నాటక ముఖ్యమంత్రి చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబరు 20 : కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజఉర్సు నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధినికలుసుకున్నారు. తన మంత్రివర్గ పునర్నిర్మాణం విషయమై కాంగ్రెస్ అధిష్టానవర్గంతో సంప్రతింపులు జరిపేందుకు శ్రీ ఉర్సు ఇక్కడకు వచ్చారు.

లఘు పరిశ్రమలకు హెచ్చుగా ముడి సరకులు

ఇండోర్, అక్టోబరు 20 : రానున్న ఆరు నెలల కాలంలో లఘు పరిశ్రమలకు అవసరమయిన ముడి పదార్థాలు తగినంతగా అభించగలవని లఘు పరిశ్రమల అభివృద్ధి కమిషనర్ డాక్టర్ పి. పి. అలెగ్జాండర్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

మధ్యప్రదేశ్ పరిశ్రమల సంఘం 15వ వార్షిక సమావేశాలలో డాక్టర్ అలెగ్జాండర్ మాట్లాడుతూ, ఈ ఆరునెలలలో బహుశా అధిక మొత్తంలో ముడి సరుకులు లఘు పరిశ్రమలకు అభించవచ్చునన్నారు.

పరిశ్రమలు లేని ప్రాంతాలలో లఘు పరిశ్రమలను ప్రారంభించడం ద్వారాలా ప్రాంతాలను పారిశ్రామికం చేయడానికి ఉద్దేశించి ఒక పథకాన్ని ఆయన వివరించారు.

ఈ కొత్త పథకం క్రింద బ్యాంకర్లు ప్రముఖ పాత్ర వహించవలసి ఉంటుంది, లఘు పరిశ్రమల అవసరాలను తెలుసుకొని వాటికి అవసరమయిన ఆర్థిక సహాయాన్ని వారు అందజేయవలసి ఉంటుందని ఆయన చెప్పారు.

గత 20 సంవత్సరాలుగా అనుసరించిన అభివృద్ధి విధానంవల్ల దేశంలోని పెక్కుప్రాంతాలలో నిర్దిష్టమయిన ప్రదేశాలలోమాత్రమే పరిశ్రమలు కేంద్రీకృత మయినాయని, ఇదే విధంగా సాగినట్లయితే ఇతర ప్రదేశాలలో నెలకొల్పబడే కొత్త పరిశ్రమలకు నామమాత్రపు ప్రయోజనాలు కలగవనే కాకుండా యిప్పుడు ఉన్న పరిశ్రమల సామర్థ్యంకూడా దెబ్బతినగలదని ఆయన హెచ్చరించారు.

పోలవరం తాలూకా బలహీనవర్గాల మహాసభ

కొయ్యలగూడెం, అక్టోబరు 20 : పోలవరం తాలూకా బలహీనవర్గాల సమావేశ కొయ్యలగూడెం వెంకటేశ్వర థాటీయర్ డాక్టర్ తానింకి వెంకటరత్నం (ఆంధ్రప్రదేశ్ యూనిటు మహాసభ కార్యదర్శి) అధ్యక్షతను జరిగింది.

సభలో బలహీనవర్గాల గురించి శ్రీ పి. శేషరావు, శ్రీ జి. వీరభద్రరావు, శ్రీ జి. వెంకన్నలు మాట్లాడినారు. బలహీనవర్గాల అభివృద్ధి గురించి భారీపార్టీ ఇండస్ట్రియల్‌వారు ఈ తాలూకాలోని బలహీనవర్గాలకు హెచ్చునిధులు సహాయం చేయాలని కోరారు. సభకు వివిధ సంఘాలవారు 600 మంది విచ్చేశారు.

భువనగిరి విజయరామయ్య కాలధర్మం

రాష్ట్ర పురోగతికి సామరస్య వాతావరణం: డా. చెన్నారెడ్డి ఉద్ఘాటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 20: దేశ సమగ్రతకు ఆంధ్రప్రదేశ్‌ను పునాదిగా చేయవలసిందని ఉత్తరప్రదేశ్ గవర్నర్‌గా నియమితులయిన డా. ఎం. చెన్నారెడ్డి నిన్న సాయంత్రం ఉభయ ప్రాంతాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జంట నగరాల పౌరసన్మాన రెడ్డి వసతి గృహంలో జరిగిన బ్రహ్మాండమైన సన్మాన సభకు డా. రెడ్డి స్వరజ్ఞత తెలుపుతూ ఉభయ ప్రాంతాల ప్రజలకు ఇచ్చిన అన్నదానాలు దాటిపెట్టిన దుగుమని ప్రజల బాధలను దూరం చేయడానికి ప్రయత్నించాలనిన్నారు

సన్మాన సభకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షత వహించారు. మాజీ మంత్రి శ్రీ మందుముల నరసింహారావు సభను ప్రారంభించారు. శతాధికంగా ప్రజా సంస్థల తరఫున పలువురు ప్రముఖులు డా. చెన్నారెడ్డికి పుష్పహారాలు సమర్పించారు.

శ్రీ నరసింహారావు మాట్లాడుతూ, ఆంధ్ర మహాసభ, కాంగ్రెసు సంస్థల ద్వారా డా. రెడ్డి చేసిన సేవలను ప్రస్తుతించి, ఆయన ఏ పదవినయినా సమర్థతో నిర్వహించ గలరని శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మాట్లాడుతూ, డా. చెన్నారెడ్డిది అపూర్వమైన వ్యక్తిత్వమని, ఆయన సదవిలో ఉన్నా లేకపోయినా వ్యక్తిత్వంలోని బాధ్యత ఏ మాత్రం తగ్గదని పేర్కొన్నారు.

శాసన మండలి అధ్యక్షుడు శ్రీ నిరంకార్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ, డా. రెడ్డి ధైర్య సాహసాలకు ప్రతీకి అని, కొత్త పదవికి గౌరవం తీసుకు రాగలరని అన్నారు.

ఆర్థిక మంత్రి శ్రీ పీదతల రంగారెడ్డి ప్రసంగిస్తూ, డా రెడ్డి సమస్యలపట్ల తత్వత్వం వహించి వారి గాని వ్యక్తిగతంగా ఎక్కితోసు తత్వత్వం వహించే వారు కాదనిన్నారు. ఆయన ప్రజల ఎనిక ఒక ఆర్థిక మంత్రి అభివర్ణించారు

పరిశ్రమ మంత్రి శ్రీ పి. జనిరెడ్డి ప్రసంగిస్తూ, ఉక్కు సాధ్య క్రియాశీలత, నాయకత్వం డా చెన్నారెడ్డికి ఉన్నపాలలో వచ్చినవని అన్నారు

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీయడానికి అభివృద్ధి నిరోధక శక్తులు కృషి చేస్తున్న క్రమ సమయంలో డా చెన్నారెడ్డి ఉత్తర ప్రదేశ్ గవర్నర్ పదవిని అధిష్ఠించబోతున్నారని అన్నారు డా రెడ్డి కొత్త పదవిలో జయప్రదం కావాలని మ ఖ్యమంత్రి ఆకాంక్షను వ్యక్తం చేశారు

మంత్రులు సర్వశ్రీ శ్రీ జె. చొక్కారావు, టి అంజయ్య మాజీమంత్రి శ్రీ కొండా లక్ష్మణబాపూజీ, శ్రీమతి బి. జయప్రద, శ్రీ వడ ఆర్ శ్యామారావు శ్రీ కె. రంగదాసు (పిఎల్ ఎ) శ్రీ ఎం సత్యనారాయణరావు (పిఎ) శ్రీ ఎం బాగారెడ్డి, డా. రఘునాథన్ ప్రసంగించారు

పగరు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్ వెంకటేశం డా రెడ్డికి సన్మానపత్రం సమర్పించారు

డా చెన్నారెడ్డి సన్మానానికి సమాధాన మిస్తూ, రాష్ట్రంలో ఉభయ-ప్రాంతాలలోను భావసమయిక్యత సంపాదించాలని చెప్పారు పరస్పర సామరస్య వాతావరణం నెలకొల్పితే రాష్ట్రం పురోగమిస్తుందని ఆయన అన్నారు

రాష్ట్రంలో భావసమయిక్యత సాధన దేశ సమయిక్యతకు బలం కాగలదని ఆయన వక్కాణించారు అరుసూత్రాల పథకం జయప్రదం కావడానికి అన్ని వర్గాలు అవసరం బించాలని ఆయన సూచించారు.

భీమవరం కాలేజీ మాజీ విద్యార్థికి రెండేళ్లు కఠినశిక్ష

భీమవరం, అక్టోబరు 20: ఈ పట్టణంలోని డి. ఎన్. ఆర్. కళాశాలకు చెందిన శ్రీ మాణిక్యాలరావు శుక్రవారం 21 వ తేదీన కత్తితో పొడిచినందుకు కళాశాల మాజీ విద్యార్థి చినమిల్లి వెంకటస్వామి నాయుడుకు నరసాపురం అడిషనల్ సెషన్స్‌జడ్జి శ్రీ ఎ. రంగనాయకులు నిన్న రెండు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధించారు. (స్వ.వి)

—:o:—

ముస్లింలు న్యూనతా భావాన్ని విడనాడాలి మంత్రిఅసిఫ్‌ఫాషా సూచన

విజయవాడ, అక్టోబరు 20: ముస్లింలు న్యూనతాభావాన్ని విడనాడి రాజ్యాంగంలో గల తమ హక్కులు కోసం పోరాడాలని న్యాయశాఖ మంత్రి శ్రీ అసిఫ్‌ఫాషా చెప్పారు. విజయవాడ ముస్లిం నిర్వాహకుల సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ, మనరాజ్యాంగం అందరికీ సమాన హక్కులు యిచ్చిందని కనుక ముస్లిములనుముస్లింలు సంపాదించుకోవాలని ఆయన కోరారు.

విద్యార్థి సంఘం తరఫున మంత్రికి వినతి పత్రం సమర్పించారు.

శాసన సభ్యులు శ్రీ దమ్మాలపాటి రామారావు, శ్రీ చదలవాడ వెంకటరావు శ్రీ కె. నరసింహారావు, శ్రీ షేక్‌నబాద్ ప్రసంగించారు. శ్రీ అబ్దుల్ రహీమాన్ స్వాగతపత్రం సమర్పించారు. శ్రీ భాజా మహమ్మద్ ఇబ్రహీం అధ్యక్షత వహించారు.

శ్రీ అబ్దుల్‌అజీజ వందనసమర్పణచేశారు.

అంతర్జాతీయ ద్రవ్యనిధి మేనేజింగు డైరెక్టరు శ్రీ విట్టెవీన్ గురువారంనాడు ఢిల్లీలో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకొన్న దృశ్యం.

చమురుకోసం బీద దేశాలకు తక్కువ వడ్డీకి ఋణ సౌకర్యం

—డాక్టర్ విట్టేవీన్ వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబరు 20: చమురు దిగుమతులకు సదుపాయాన్ని వచ్చే ఏడాది విస్తరించడానికి తమ సంస్థ ప్రయత్నిస్తోందని, చమురుకోసం బీదవర్తమానదేశాలకు, తక్కువ వడ్డీకి పరుతి సౌకర్యాన్ని కూడా కల్పించడానికి తమ సంస్థ ఆలోచిస్తున్నదని అంతర్జాతీయ ద్రవ్యనిధి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హెచ్.జె.విట్టేవీన్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఢిల్లీ పెరిపిజిపో యింటర్వ్యూలో డాక్టర్ విట్టేవీన్ మాట్లాడుతూ చమురుధరలు పెరిగిన దుష్ప్రభావ చెల్లింపుల పరిస్థితిలోని ఇబ్బందులను నివారించడానికి "చమురు దాని దిగుమతి సదుపాయం" ఉద్దేశించబడిన దన్నారు. చమురు వినియోగదేశాలవారు దీర్ఘ కాలికమయిన పరిష్కారాలను సాధించేంతవరకు ఇది తాత్కాలికమయిన చర్యగా అమలు జరుగుతుందని ఆయన చెప్పారు.

డాక్టర్ విట్టేవీన్ నిన్న యిక్కడ భారత ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంతో చర్చలు జరిపారు.

భారతవిదేశీమారకద్రవ్యం పరిస్థితిని శ్రీ సుబ్రహ్మణ్యం వివరించినట్లు కనిపించారు. వ్యవసాయ, పారిశ్రామిక కార్యక్రమాలకు తగినంతగా విదేశీమారక ద్రవ్యాన్ని సమకూర్చవలసిన అవసరాన్ని ఆయన డాక్టర్ విట్టేవీన్‌కు పొక్కి చెప్పారు.

చమురు దిగుమతి సదుపాయాన్ని కల్పించడంలో డాక్టర్ విట్టేవీన్ చొరవ తీసుకున్నందుకు ఆయన హర్షం వెలిబుచ్చారు. ఈ సదుపాయంక్రింద భారతదేశం 180 కోట్ల రూపాయల ఋణసౌకర్యం పొందుతోంది.

డాక్టర్ విట్టేవీన్ నిన్న ఆర్థికశాస్త్రవేత్త సమావేశంలో మాట్లాడుతూ చమురు ధరలు పెరుగుతూ వుండి, ఇతర వస్తువుల ధరలు పడిపోతున్నట్లయితే పెక్కువర్తమానదేశాలు తీవ్రమయిన యిబ్బందులకు లోనుకాగలవని హెచ్చరించారు.

చమురు వినియోగదేశాల మధ్య సమర్థవంతమయిన రీతిలో పర్యటాట్ల విషయంలో సమన్వయంవుండాలని ఆయన చెప్పారు. చమురు ఎగుమతి దేశాలకు సంబంధించి సంతవరకు ఈ ఏడాదినాటికి 650 లక్షల డాలర్లమిగులు ఆదాయం వచ్చినదని, అదృష్టవశాత్తు భావిలో మామూలు సర్దుబాటు విధానాలవల్ల ఈ మిగులును తొలగించవలిసలేదని ఆయన అన్నారు.

—:o:—

కేరళ.మధ్యప్రదేశ్,యుపి.ల్లో అధికారులదాడులు: లక్షలాది ధనంస్వాధీనం

కొచ్చిన్, అక్టోబరు 20: కేరళ అదాయం పన్ను అధికారులు క్విలన్, కొట్టాయం, పుదుకోట్, పాల్ఘాట్‌లలో యీ నెల 18వ తేదీ రాత్రి అయిదుగురు వ్యక్తుల వ్యాపార స్థలాలను, యిళ్లను సోదాచేసి భారీ మొత్తంలో లెక్కలులేని డబ్బును, పత్రాలను స్వాధీనం చేసుకున్నారని ఆదాయపు పన్నుశాఖ ప్రకటించింది.

పాల్ఘాట్‌లో ఒక పేటెంటు మందులఉత్పత్తి వ్యాపారం చేసే ఒక వ్యక్తి గృహం నుండి పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. త్రిచూర్ జిల్లాలోగల ప్రియకాడ్‌లో అధికారులు జరిపిన మరొకదాడిలో 1.50లక్షల రూపాయిల విలువగల ప్రామిసరీ నోట్లు దొరికాయి.

సిమ్లాలో దాడులు

సిమ్లాలో అధికారులు గత గురువారం సీళ్లు వేసిన ఐదు లాకర్లలోనూ నాలుగు లాకర్లలో మొత్తం 2.13 కిలోగ్రాముల నగలు దొరికాయి. వీటి విలువ 1.50 లక్షల రూపాయల వరకు ఉంటుంది. అయిదవ లాకరుకు చేవి ఎల్లుండో తెరుస్తారు.

గ్వాలియర్‌లో

మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో ఆదాయం పన్ను, సెంట్రల్ ఎక్సైజు, పోలీసు అధికారులు ఒక వజ్రవ్యాపారి యింటిపై జరిపిన దాడులలో పెద్ద మొత్తంలో బంగారం, వెండి నగలు పట్టుబడ్డాయి. వీటిని వజ్రవ్యాపారి తన యింటిపెరట్లో భూమిలో పాతిపెట్టాడని తెలుస్తున్నది.

ఉత్తరప్రదేశ్‌లో 1.34 కోట్ల వస్తువులు స్వాధీనం

ఉత్తరప్రదేశ్‌లో సెప్టెంబర్ 25నుండి అక్టోబరు 19 వరకు అధికారులు జరిపిన దాడులలో 1.34 కోట్లకు పైగా వజ్రాలు, బంగారం, వెండి తదితర వస్తువులు స్వాధీనపైనట్లు తెలుస్తున్నది.

ఈ 30 రోజులలో జరిగిన దాడులలో అక్రమరవాణాదారులు, నిల్వదారులు, అక్రమ లాభార్జనపరులు, బ్లాక్ మార్కెటు వ్యాపారులు మొత్తం 630 మందిని అరెస్టు చేసినట్లు పోలీసు ఐ. జి. ఒక ప్రకటనలోపేర్కొన్నారు.

—:o:—

బొంబాయి కార్పొరేషన్‌కు 25 కోట్ల పన్ను బకాయి

బొంబాయి, అక్టోబరు 20: బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ వారు పన్నుల బకాయిలు వసూలుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఈ బకాయిలు 25 కోట్ల రూపాయల మేరకు ఉన్నాయి.

బొంబాయి, అక్టోబరు 20: అర్ధరాత్రి 12.30 గంటల ప్రాంతంలో దాదర్‌లో అల్లరి ప్రారంభమైన సందర్భంలో పోలీసు కానిస్టేబుళు రెండు బారులు కాల్పాడు. ఒకరు గాయపడ్డారు. అలనిని అదుపులో చేర్చారని పోలీసు సమాచారం తెలుపుతోంది. పరిస్థితి అదుపులో ఉంది.

ఎస్. ఎస్. సి. పరీక్షకు 75 వేల మంది హాజరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 20: ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఎస్. ఎస్. సి. సప్లిమెంటరీ పరీక్షలకు సుమారు 75 వేల మంది అభ్యర్థులు హాజరవుతున్నారు.

ఈ పరీక్షలు అక్టోబరు 15 వ తేదీన ప్రారంభమయ్యాయి. నవంబరు మొదటి వారం వరకు కొనసాగుతాయి.

జంటనగరాలలో సుమారు 8 వేలమంది అభ్యర్థులు 31 పైగా కేంద్రాలలో ఈ పరీక్షలకు హాజరవుతున్నారు. పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసేందుకు రెండు సంచార స్క్వాడ్లను ఏర్పాటు చేశారు. అక్రమ చర్యలకు పాల్పడకుండా ఉంటే పరీక్షలలో మంచి ఫలితాలు వస్తాయని విద్యార్థులకు విజ్ఞప్తి చేయడంతో చాలా మంది విద్యార్థులు అక్రమ చర్యలకు ఉపయోగపడే కాగితాలు మొదలైన వాటిని తమంతట తాముగా అప్పగిస్తున్నారని స్క్వాడ్‌లోని అధికారులు తెల్పారు.

—:o:—

ఆయుర్వేద శాస్త్రానికి రామానుజస్వామి సేవ: ప్రముఖుల ప్రశంస

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 20: ఆంధ్ర ఆయుర్వేద స్థాపకులు కీ.శే. శతావధాని పండిత శ్రీ వేదాల రామానుజస్వామి చిత్ర పటాలను ఆంధ్రప్రదేశ్‌లోని ఆయుర్వేద కళాశాలలో వెలకొల్పాలని శ్రీశైలంలో వారు చెబుతూ వచ్చిన వోషధీ ప్రస్థానాన్ని స్థాపించాలని నిన్నటి యిక్కడ ఆయుర్వేద మందిరంలో జరిగిన పౌరసభలో తీర్మానించారు.

వ్యవసాయ శాఖామంత్రి శ్రీ బి. చొక్కారావు శ్రీ రామానుజస్వామి చిత్రపటానికి పుష్పమాలలు సమర్పించి, జోహార్లు అర్పించారు.

శ్రీ కొండపల్లి వాసుదేవరావు సభకు అధ్యక్షత వహిస్తూ శ్రీ రామానుజస్వామిగారి పాండిత్యము, ఆయుర్వేద ఉద్ధరణకు చేసిన కృషి శ్రీశైలక్షేత్ర ఉద్ధరణకు చేసిన సేవను ప్రస్తుతించారు. సర్వ శ్రీ అనుమల రామనాథశాస్త్రి, పి. ఎం. గోపాలరావు, పి. వి. ఆర్. శర్మ, పుచ్చా సుబ్బరాయశాస్త్రి, జి. సత్యనారాయణరాజు, శ్రీ స్వామిగారి వైద్యమయము ఆయుర్వేద పరిశోధనకు చేసినసేవను ప్రస్తుతిస్తూ జోహార్లు అర్పించారు.

14 నిత్యావసర సరుకుల పంపిణీకి ఏర్పాట్లు: కేంద్రప్రభుత్వ సంకల్పం

కొచ్చిన్, అక్టోబరు 20: 14 నిత్యావసర సరుకులను అనీంత పరిమాణాలలో సరసమైన ధరలకు ప్రజలకు అందించ చేయాలని ప్రభుత్వం సంకల్పించినట్లు, కేంద్ర పరిశ్రమలు, పౌరసరఫరాలశాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. సి. జార్జి నిన్న ఇక్కడ తెల్పారు.

ఇందుకు మొదటి చర్యగా, పారిశ్రామిక వాడలలోను, కొన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోనూ నిమియదారుల సహకార సర్వీసులను నెలకొల్పాలని ప్రభుత్వం రలపెట్టిందని కూడా శ్రీ జార్జి చెప్పారు.

నిత్యావసర సరుకులు చాలావాటిలో ప్రభుత్వం స్వయంసమృద్ధిని సాధించిందనీ,అయితే వాటిని సంపినీ చేయడంలో గత కొన్ని సంవత్సరాలుగా ఏమీ విపలమవుతున్నట్లు కనిపిస్తున్నద"నీ ఈ పరిస్థితిని చక్కబరచడానికి ప్రభుత్వం కృతనిశ్చయమై వున్నదనీ ఆయనతెల్పారు.

ఇటీవల కొన్ని మార్పులకు గురియైన నిత్యావసర సరుకుల చట్టాన్ని ఇప్పుడు పునః పరిశీలించడం జరుగుతున్నదనీ, నిర్దిష్టమైన సంపినీ వ్యవస్థను రూపొందించడానికి చర్యలు ఏవైనా అవసరమైతే, పార్లమెంటు శీతాకాలం సమావేశంలో సవరణ బిల్లును ప్రవేశపెట్టగలమనీ మంత్రి అన్నారు.

వినియోగదారులు, ప్రత్యేకించి నగరాలలో సరుకులను నిల్వచేయడం బాగావిక్కువ అయిందనీ, అలాంటి వారిని పట్టుకునేందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేసి అలాంటి కలదనీ, అయితే కేవలం ప్రభుత్వం తీసుకునే చర్యవల్ల ఆశించిన ఫలితం సమకూరదనీ, దేశంలో అన్ని పార్టీల ప్రతిపక్షాల సహకారం చెందడం అవసరమని మంత్రి నివేదించారు.

కొట్టాయం జిల్లా మెర్కారుపట్టు వెంకొల్పబడిన న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడంలో జాప్యాన్ని నివారించడానికి సరఫరాలు చేసుకోవడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు.

వెరైటీ కోసం వెతకక్కరలేదు! మీరు కోరే అన్నిమిల్లుల వస్త్రాలు వారికే వస్త్రాలయం...
మిన్వ క్లాత్‌సెంటర్
క్లాత్ & టైలర్స్
విజయవాడ 2
ఫోన్: 74813

కృష్ణాజిల్లా లారీ వోనర్సు అసోసియేషన్
విజ్ఞప్తి
మన లారీల లోలకపుపరేట్లు నిర్ణయించుటకుగాను తేది.22-10-74సా.3గంటలకు విజయవాడ, గాంధీనగరంలోని శ్రీ వె. హనుమంతరాయ గ్రంథాలయంలో విస్తృత సమావేశము జరుగును. లారీ యజమానులందరూ రా కోరుచున్నాము.
పి. కేశవరావు, ప్రెసిడెంట్.
వె. సాంబశివరావు, సెక్రెటరీ.

PEN WORKERS BOMBAY-63
ముఖ్య ప్రకటన
ఇంటర్నేషనల్ పిక్చర్స్, విజయవాడ—2గాని, ఇంటర్నేషనల్ పిక్చర్స్ తాలూకు శ్రీ దస్తగిర్ అనే పేరుగల వారితోగాని, మాకంపెనీతో ఎట్టి సంబంధంలేదు. పెన్‌వర్కర్స్ (Pen Workers) బొంబాయి—63తో మమకరించేటటువంటిగాని, అనుబంధ పరిశ్రమలు, సంస్థలు అనేవి మాకులేవు.
పెనర్సు యూనివర్సిటీ (పిడబ్ల్యు), గాంధీనగరం, విజయవాడ—3 వారిని ఆంధ్రప్రదేశ్ మొత్తమునకు మా తరఫున వ్యాపారము చేయుటకు, అధికారం పొందిన ఏజంట్లుగా నియమించడమైనది. కాబట్టి, సినిమా హాల్సు ఆడిటోరియం, కాన్ఫరెన్సుహాల్సు ఇంకా అనేక రకములైన మా ఫర్నిచరు వగైరాలకు మా ఏజంట్ల పోరాములో సమానా కుర్చీలు చూచుకొని ఆర్డర్లు ఖాయపరుచుకొనవచ్చును.
ఇంకా కొంత మంది పెన్‌వర్కర్స్, బొంబాయినుంచి స్టేరుపార్టుతెచ్చి సినిమా హాలు కుర్చీలు తయారుచేస్తున్నామని ఆర్డర్లు, పెద్దమొత్తములలో అడ్వాన్సు డబ్బు తీసుకొని మోసం చేస్తున్నారని మాకు తెలిసినది. మెకర్సు ఇంటర్నేషనల్ పిక్చర్సు, విజయవాడ—2 గాని శ్రీ దస్తగిర్ అనే పేరుగల వారితోగాని, ఇంకా ఇతరసినిమాహాలు ఫర్నిచరు తయారు చేసే కంపెనీలోగాని, మా సినిమాహాలు ఫర్నిచర్‌విషయమై ఎట్టి లావాదేవీలు జరిపినను మాకు సంబంధంలేదు. అదివారి స్వంత బాధ్యత అయివున్నది.
PEN WORKERS, (Cinema Chairs specialists & Exporters, Sonawala Estate, Sonawala Cross Road, Goregaon (East), BOMBAY-63. Factory & Office: 691807, Showroom : 310392. Grams: "CINECHAIR" Andhra pradesh Agents: UNIVERSAL PRODUCTS, Near NavavugaFilms, Gandhinagar, VIJAYAWADA-3 Grams: "UNISELLER", Phone: 77491 P.P.

నవంబరు 8న ప్రధాని గుజరాత్ పర్యటన

అహ్మదాబాద్, అక్టోబరు 20: గుజరాత్ రాష్ట్రంలోని అనావృష్టి పరిస్థితులు తెలుసుకోవడానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నవంబరు 8న గుజరాత్‌లో పర్యటిస్తారు. కచ్‌లోని కొన్ని అనావృష్టి ప్రాంతాలలో ఆమె పర్యటిస్తారని దేశీయాంతగమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డిపత్రికావిలేఖరులకుచెప్పారు

గుజరాత్ రాష్ట్రంలో సహాయ కార్యక్రమాలకు నిధుల కొరతవల్ల అంతరాయం రాదని ఆయన అన్నారు. గుజరాత్‌లో యితర రాష్ట్రాలకంటే అనావృష్టి పరిస్థితి తీవ్రంగా ఉందన్నారు.

చైనాకు వెడుతున్న అజ్ఞాతనాగాలలో 16 గురి నిర్బంధం

కొహిమా, అక్టోబరు 20: నిషేధింపబడిన అజ్ఞాత నాగా సైన్యానికి చెందిన 133మంది నాగా సభ్యులు అక్రమంగా చైనాకు వెడుతున్నప్పుడు వారికి భద్రతా దళ సభ్యులకు మధ్య జరిగిన కాల్పులలో 16 మంది అజ్ఞాత నాగాలు సజీవంగా పట్టుబడ్డారు. రెండు మృతదేహాలు దొరికాయి.

నాగభూమిలోని మొకోక్‌చుంగ్‌లో గల పాం ప్రాంతంగా యీ కాల్పుల సంఘటన జరిగిందని అధికార వర్గాలవారు నిన్న చెప్పారు. అజ్ఞాత నాగాల నుండి పలు పత్రాలు పట్టుబడినట్లు కూడా అధికార వర్గాలు తెలిపారు.

—:o:—

మణిపూర్ మంత్రివర్గంలో కాంగ్రెస్ చేరిక

కలకత్తా, అక్టోబరు 20: తన మంత్రివర్గంలో కాంగ్రెస్ చేరుతోందని, కేంద్ర నాయకులు యిందుకు అవసరమయిన అనుమతి యిచ్చారని మణిపూర్ ముఖ్యమంత్రి శ్రీ యాంగ్‌మాసోషుయిజా నిన్న ఇక్కడ తెలియజేశారు.

శ్రీ షుయిబా థీల్లీ నుంచి ఇంఫాల్ వెడుతూ ఇక్కడ డమ్‌డమ్ విమానాశ్రయంలో ఆగినప్పుడు విలేకరులతో మాట్లాడారు. మంత్రివర్గంలో కాంగ్రెస్ చేరడం గురించి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ప్రోగ్రెసివ్ డెమొక్రాటిక్ ఫ్రంట్‌కు లాంఛన ప్రాయంగా కబురు చేయగలదన్నారు.

తన మంత్రి వర్గాన్ని త్వరలో విస్తరించగలదని మరో యిద్దరు కేబినెట్ మంత్రులను, ఒక సహాయ మంత్రిని, ఒక ఉప మంత్రిని చేసుకోగలమని ఆయన తెలిపారు.

బలూచిస్తాన్‌లో 241 మంది గెరిల్లాల వధ: పాక్ ప్రభుత్వ శ్వేతపత్రం వెల్లడి

రావ్పిండి, అక్టోబరు 20: బలూచిస్తాన్‌లో 18 మాసాలపాటు కొనసాగిన పరుగులాట సందర్భంగా 600 మందికి పైగా సైనికులు పోలీసులు, గిరిజనులు, పరిశీలకులూ, గాయపడటమో సంభవించి వుండవచ్చునని ప్రభుత్వం ఒక శ్వేతపత్రంలో పేర్కొంది.

241 మంది గెరిల్లాలు మరణించారని వారిలో 62 మంది గాయపడ్డారని, ప్రభుత్వ సిబ్బందిలో 142 మంది మరణించడం, 188 మంది గాయపడటం సంభవించిందని ప్రభుత్వం పేర్కొంటూ శ్వేతపత్రం తెల్పింది.

తిరుగుబాటుదారులు అధికారులదాడి స్థానం 48 సార్లు, పెద్ద పెట్టున దాడులు జరిపిందని, 5501 మంది గిరిజనులు లోంగి పోవడమో లేక ఖైదీలుగా పట్టుబడటమో జరిగిందనీ ఆ పత్రం వివరించింది.

ప్రధానమంత్రి శ్రీ జుల్‌ఫికర్‌అలిభుట్టో ఈ తిరుగుబాటు అంతమైందని ప్రకటిస్తూ, తిరుగుబాటుదారులందరికీ క్షమాభిక్ష ప్రకటించి మాసం రోజుల అదనపు గడువు ప్రభుత్వం 56 పుటలు గల శ్వేతపత్రం విడుదల చేసింది. బలూచిస్తాన్‌లో సైనిక చర్య తీసుకోవడానికి దారి తీసిన కారణాలను, ఆ రాష్ట్రం భవిష్యత్తుకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం ఈ పత్రంలో వివరించింది.

బలూచిస్తాన్, వాయువ్య సరిహద్దు రాష్ట్రాలను కలిపి ఏర్పరచిన పశ్చిమ పాకిస్తాన్ ప్రావిన్సులో ఒకటి. ఇది విస్తీర్ణంలో పెద్దదయినప్పటికీ జనాభా పరంగా చాలా చిన్నది. ఇక్కడ ఉన్న అధికారులను మంత్రి అదేశించారు.

ఎన్నికల పద్ధతిలో త్వరలో మార్పులు: ఖాదిల్కార్ వెల్లడి

పూనా, అక్టోబరు 20: ఎన్నికల పద్ధతిలో తగిన మార్పులు జరుగుతాయని, అదే సమయంలో రాజ్యాంగ వ్యవస్థలో కూడామార్పులు సంభవమని కేంద్ర సరళీకరణ, పునరావాస శాఖామంత్రి శ్రీ అర్. కె. ఖాదిల్కార్‌మూడవ ప్రాయంగా తెలియ జేశారు.

గత 25 సంవత్సరాల కాలంలో మనం సంపాదించిన అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని రాజ్యాంగ వ్యవస్థను సమీక్షించి, దానిని తిరిగి రూపొందించవలసిన సమయం అన్నది మరుగుదని ఆయన అన్నారు.

భారతీయ ప్రజాస్వామ్య వ్యవస్థ భవిష్యత్తు గురించి నిన్న ఇక్కడ జరిగిన గోష్ఠిలో అధ్యక్షత వహిస్తూ శ్రీ ఖాదిల్కార్ పైవిషయాలను వెల్లడించారు.

భారతదేశంలోని ప్రజల పట్టుదల డిగాలో పాలకు ముందు రాంలో ప్రాణాలో నెలకొని ఉన్నవరకు దేశంలో అలు. పరిస్థితులు అయిదవ ప్రణాళిక రివర్స్ మంత్రాలో మన వ్యవస్థను ఏర్పరచుకోవాలని పిలుపు చేశారు. మనం కనుక విశ్వసిస్తే పని చేయిస్తుంటే మన సాంఘిక అర్థాలను ఉపయోగపడేవిధంగా ఆశించిన మార్పులు సంభవించగలవని ఆయన అన్నారు.

ఎన్నికల పద్ధతిని మరించి, మెజారిటీ అన్న కోర్కె గురించి ఆయన ప్రస్తావిస్తూ, ఎన్నికల ఖర్చుకి సంబంధించినంత వరకు కొన్ని మార్పులు అవసరమన్న విషయాన్ని ప్రభుత్వం కూడా అంగీకరించినదన్నారు.

ఎన్నికల పద్ధతిలో తగు మార్పులు చేయడం గురించి అదే సమయంలో రాజ్యాంగ వ్యవస్థలో మార్పుల గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదనుకున్న, పై అభిప్రాయాన్ని ఖండించేందుకు చర్యలు తీసుకోడానికి ఎంతో కాలం పట్టదని ఆయన అన్నారు.

ఉద్యోగుల సాధక బాధకాలనివారణ: రాష్ట్ర కార్మికమంత్రి హామీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 20: కార్మిక మంత్రి ఇటీవల కొందరు కార్మిక నాయకులు అనుకకుమునకు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగం సంస్థలలోని ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గూర్చి చర్చించారు.

1974 ఆదాయపు పన్నుల (సర్చార్జి రద్దు చట్టం) అర్హతగల కార్మికులను, ప్రత్యేకించి రోజువారీ ఎపిసోడ్లను రద్దుచేయడం, కార్మిక వర్గం ఇబ్బందులను నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రిని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంలో కార్మిక వర్గం పడుతున్న సమస్యలను పరిశీలించగలమని ఆయన సమస్యలకు కేంద్ర ప్రభుత్వానికి వాటిని నివేదించగలమని కార్మిక మంత్రి హామీ యిచ్చారు.

కార్మిక వివాదాల పట్ల సానుభూతి గల సంబంధ కార్మిక న్యాయ స్థానాల సంఖ్యను పెంచాలని కూడా విజ్ఞప్తి చేయడం జరిగింది. పని కొన్ని కార్మిక న్యాయ స్థానాలను ఏర్పాటుచేసే సమస్య ఇటీవలే ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని మంత్రి తెలియ జేశారు.

పాత ధరలకు బదులు కొత్తధరలు నిర్ణయించేయడం, స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వడం, మొదలైన విషయాలపై చర్చ జరిగింది. ఈ విషయాలను సత్వరం పరిశీలించవలసిందని అక్కడ ఉన్న అధికారులను మంత్రి ఆదేశించారు.



Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika P. Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.